జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 302 | హైదరాబాద్, ఆగష్టు 22 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


## కేసీఆర్ ప్రభుత్వాన్ని...

# కూకటివేళ్లతో

# పెకిలిస్తాం..

## హెూంమంత్రి అమిత్ షా



### 45 నిమిషాల పాటు ఫిలిం సిటీ లో రామోజీరావు తో అమిత్ షా బేటి

### తెలంగాణలో కేసీఆర్ కుటుంబాలకే ఉద్యోగాలు

హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన కొనసాగుతోంది. మునుగోడులో బీజేపీ సమరభేరి సభకు హాజరై ప్రసంగించారు. ఈ సభలకు పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చారు. అమిత్ షా సభా ప్రాంగణానికి చేరుకున్న తర్వాత పలువురు బీజేపీ నేతలు ప్రసంగించారు. అనంతరం అమిత్ షా భారత్ మాతాకి జై అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కేసీఆర్ సర్కార్‌ను పడగొట్టేందుకు నేడు రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరారని కేంద్ర అమిత్ షా అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేలా ఈ మునుగోడు సభను చూస్తుంటే అర్ధమవుతోందని, రాజగోపాల్‌రెడ్డిని బీజేపీలోకి చేర్చుకునేందుకు నేను ఇక్కడికి వచ్చానని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికలో రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే కేసీఆర్ సర్కార్ పడిపోతుందన్నారు.

**ఇచ్చిన మాట అమలు చేయని పాలన కేసీఆర్‌ది**

తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని కేసీఆర్ గతంలో చెప్పారని, ఇచ్చిన మాటలు అమలు చేయని పాలన కేసీఆర్‌ది అంటూ మండిపడ్డారు అమిత్ షా. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రిని చూస్తారని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం కూలడం ఖాయమన్నారు. మజ్లిస్‌కు భయపడి విమోచన దినోత్సవాన్ని కేసీఆర్ నిర్వహించడం లేదని, తాము అధికారంలోకి వచ్చాక అధికారికంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిసాన్ బీమా యోజన పథకాన్ని అమలు చేయడం లేదని, తాము అధికారంలోకి వస్తే అన్ని పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెడతామన్నారు.

**కేసీఆర్ పేదలకు ఇల్లు ఇస్తామన్నారు..? ఇచ్చారా..?**

తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇల్లు ఇస్తామన్నారు..? ఇచ్చారా? అని అమిత్ షా ప్రశ్నించారు.


(మిగతా 2లో..)


# కుటుంబ పాలనపై అమిత్‌షా మాట్లాడడం హాస్యాస్పదం: కేటీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో అమిత్‌షా పర్యటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కుటుంబ పాలనపై అమిత్‌షా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కేటీఆర్ ట్వీట్ చేశారు. 'పూర్తిగా మెరిట్ ఆధారంగా ర్యాంకులను సాధించి బీసీసీఐ సెక్రెటరీగా ఎదిగిన ఓ కుమారుడి తండ్రి తెలంగాణ పర్యటనకు వచ్చారు. ఇక ఆ తండ్రి.. సౌమ్యుడి కోసం ప్రచారం చేస్తున్నారు. అన్న ఎంపీగా పదవిలో కొనసాగుతుండగా, భార్య ఎమ్మెల్సీగా పోటీ చేసిన వ్యక్తి తరఫున ప్రచారం చేయడానికి వచ్చారు. అలాంటి తండ్రి.. కుటుంబ పాలన రద్దు చేయాల్సిన అవసరంపై మనకు హితబోధ చేస్తారు' అంటూ కేటీఆర్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు.

# ఈశాన్యంలో వర్ష భీభత్సం..

## 37 మంది మృత్యువాత



ఢిల్లీ: దేశంలోని ఐదు రాష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత 24 గంటల్లో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండటంతో పొటెత్తిన వరదలు, కొండ చరియలు విరిగిపడటంతో కనీసం 37 మంది మృత్యువాత పడ్డారు. మరి కొందరి ఆచూకీ గల్లంతైంది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, ఒడిశా, జార?ండ్ రాష్ట్రాల్లో జన జీవనం అస్తవ్యస్తమైంది. కొండ ప్రాంతాల్లో కొండ చరియలు, రాళ్లు విరిగి పడటంతో వేల మంది ఇండ్లకే పరిమితం అయ్యారు. అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్‌లో గరిష్టంగా 21 మంది మరణించగా, మరో ఆరుగురు అదృశ్యమయ్యారు. 12 మంది క్షతగాత్రులయ్యారు. ఉత్తరాఖండ్, జార?ండ్‌ల్లో నలుగురు చొప్పున మృత్యువాత పడ్డారు. ఒడిశాలో ఆరుగురు, జమ్ము కశ్మీర్‌లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బ్రిటిష్ కాలం నాటి చక్కీ బ్రిడ్జి సహా పలు వంతెనలు వరద భీభత్సానికి కొట్టుకుపోయాయి. చండీగఢ్-మనాలీ జాతీయ రహదారి సహా పలు రోడ్లు మూసేశారు. వరదలతో ఆస్తి, ప్రాణ నష్టం కలగడం పట్ల హిమాచల్‌ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టాలని జిల్లాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నుంచి కురుస్తున్న వర్షాలతో ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాలు దెబ్బ తిన్నాయి. తెహ్రీ జిల్లాలో ఇంటి గోడ కూలడంతో ఇద్దరు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు. పౌరీ జిల్లా యంకేశ్వర్‌లోనూ గోడ కూలిన ఘటనలో మహిళ మృతి చెందింది. తెహ్రీ జిల్లా కీర్తినగర్‌లో మరో మహిళ ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా కొండ చరియలు విరిగి పడటంతో 235 రోడ్లు మూసేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉద్ధంపూర్‌లో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు. రియాసీ జిల్లా తాల్వారా ప్రాంతంలో పలు ఇండ్లు దెబ్బ తిన్నాయి. బంగాళాఖాతంలో జార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఒడిశా, తూర్పు మధ్యప్రదేశ్‌ల్లో మీదుగా అల్ప పీడనం ఏర్పడింది. వచ్చే 24 గంటల్లో అల్పపీడనం క్రమంగా బలహీన పడవచ్చునని భారత వాతావరణ విభాగం తెలిపింది.

## అన్ని ఆఫీసులు ఒక్క దగ్గర్నే..

# సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభిస్తున్న సీఎం కేసీఆర్



హైదారాబాద్: తెలంగాణలో కొత్త ఆఫీసుల ప్రారంభోత్సవ పండుగ జరుగుతోంది. ఇప్పటిదాకా ఎక్కడో విసిరేసినట్టున్న ఆఫీసులన్నీ ఒకే దగ్గర నిర్మితమయ్యాయి. ప్రజలకు ఎట్లాంటి ఇబ్బందులు రాకుండా ఒక్క దగ్గరనే అన్ని పనులు చక్కబెట్టుకునేలా సీఎం కేసీఆర్ ముందుచూపుతో ఇట్లాంటి అద్భుత కట్టడాలు నిర్మించారు. ఇక ఇప్పటికే వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టరేట్‌లన్ ప్రారంభించి ఆయా జిల్లా కలెక్టర్‌లను స్వయంగా సీటులో కూర్చోబెట్టిన సీఎం కేసీఆర్.. నిర్మాణం పూర్తిచేసుకున్న మరో రెండు కొత్త సమీకృత కలెక్టరేట్ భవనాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు అధికారులు. ఇక.. నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో భాగంగా.. ఆగస్టు 25న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, 29వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, ఆ తర్వాత సెప్టెంబర్ 10వ తేదీన జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు వేగవంతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.



### టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే: విజయశాంతి

బీజేపీనాయకురాలు విజయశాంతి సీఎం కేసీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే కేసీఆర్‌కు జనం గుర్తుకు వస్తారని, తన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మాయమాటలు చెప్పడం, ఆ తర్వాత మాట నిలుపుకోక పోవడం కేసీఆర్‌కు కొత్తేమీ కాదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ సమయంలో దళిత బిడ్డను సీఎం చేస్తానని చెప్పి.. ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాత ప్రాజెక్టుకే కొత్త పేరు పెట్టి వేల కోట్ల దోపిడీ చేశారని ఆరోపించారు.

# తెలంగాణ హృదయం ఆనంద నాదానికి నాట్యం చేయాలి: ఎమ్మెల్సీ కవిత



హైదారాబాద్: ఈ వారాంతంలో హైదారాబాద్ దగ్గరలోని హార్ట్‌ఫుల్‌నెస్ ప్రధానకేంద్రమైన పచ్చని కాన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ [HET], ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ [AICTE] భాగస్వామ్యంతో 'నేషనల్ హ్యాపీనెస్ యూనికార్న్' అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సమావేశానికి సుమారు 10000 మంది హాజరయ్యారుబీ 150 దేశాలనుండి కొన్ని వేలమంది వర్చ్యువల్‌గా పాలుపంచుకొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, మరియు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు, 'హార్ట్‌ఫుల్ కాంపస్' మరియు 'యువర్ వన్ లైఫ్' లతో కలిసి ఈ అవార్డుల విజేతలను నిర్ణయించారు. దేశస్థాయిలో ఆనందకరమైన సంస్థలను గుర్తించే దిశలో ఇవి ప్రప్రథమ అవార్డులు కావడం గమనార్హం. సభకు నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత, శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు, హెచ్‌ఈటీ వ్యవస్థాపకులు కమలేష్ పటేల్, ఏఐసీటీఈ ఛైర్మన్ అనిల్ సహస్రబుద్ధి, ఇంకా 'యువర్ వన్ లైఫ్'కు సృష్టికర్త యోగి కోచార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ సంస్థల నుండి పలువురు వైస్-చాన్సలర్లు, డైరెక్టర్లు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. " తెలంగాణ పరిస్థితులను తట్టుకొని నిలబడుతోంది. ఈ సమయంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను, తలసరి ఆదాయ అవసరాలను సమర్ధించగల బలమైన వ్యవస్థను ఏర్పరచుకోవాలని గుర్తించడం జరిగింది. ఈ దిశగా, హార్ట్‌ఫుల్‌నెస్ మరియు హ్యాపీనెస్ ఆనందం యొక్క ప్రాముఖ్యతను, అవి అందించగల బలమైన పునాదిని కూడా మేము గుర్తించాము. తెలంగాణ హృదయం ఆనంద నాదానికి నాట్యం చేయాలి.


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

**అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)**

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేవరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# నిజామాబాద్ లో మాస్టర్ ప్లాన్ కష్టాలు

నిజామాబాద్, ఆగస్టు 21 :ప్రజాభిప్రాయ సేకరణ లేని మాస్టర్ ప్లాన్ తో కష్టాలు. ఫుట్ పాత్ లాంటి వ్యవస్థ కూడా లేక పోవడం,47 సంవత్సరాల తర్వాత తయారు చేస్తున్న మాస్టర్ ప్లాన్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రజాభీష్టం మేరకు ముందస్తు చూపుతో మాస్టర్ ప్లాన్ ని రూపొందించాలని, ప్రజలకు సౌకర్యంగా ఉండాలి,నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ తో ప్రజల కష్టాలపై ప్రత్యేక కథనం.నిజామాబాద్ నగర జనాభా సుమరు మూడు లక్షలకు పైగా నివసిస్తున్న పెద్ద నగరం.60 డివిజన్లతో కూడుకున్న నగరం.నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ చాలా అవసరమని, ప్రజల సంక్షేమానికి మాస్టర్ ప్లాన్ ఎంతో దోహదపడుతుందని, అది ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా వారి భాగస్వామ్యం ద్వారా మెరుగైన ఫలితాలు ఇస్తుందని, హైదరాబాదులో హెచ్ఎండిఏ పరిధిలో ప్రతీ డివిజన్ నందు మాస్టర్ ప్లాన్ తయారీకి సంబంధించిన, స్థానిక ప్రజలతో, పౌర సమాజంతో డివిజన్ల వారీగా చర్చించినట్లు ఇది అనేక పర్యాయాలు జరిగిందని అన్నారు.హైదరాబాద్ పరిధిలో నేడు మాస్టర్ ప్లాన్ అస్తవ్యస్తంగా ఉండడంతో అనేక కాలనిలు నీట మునుగుతు న్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులను ఆరోగ్య సమస్యలను ఎదుర్కొం టున్నారు అని అన్నారు. ఫుట్ పాత్ లాంటి వ్యవస్థ కూడా లేకపోవడం వలన నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితులు అనేక దుష్పరిణామాలను ప్రజలు ఎదుర్కొంటున్నారని, అలాంటి దుష్పరిణామాలు నిజామాబాద్ నగరంలోని ప్రజలు ఎదుర్కోకుండా ఉండేవిధంగా ప్రజాభీష్టం మేరకు ముందస్తు చూపుతో మాస్టర్ ప్లాన్ ని డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ కూడా డివిజన్ల వారీగా ప్రజలతో పౌర సమాజంతో చర్చించాలి,47 సంవత్సరాల తర్వాత తయారు చేస్తున్న మాస్టర్ ప్లాన్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉండేందుకు తక్షణమే మున్సిపల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీల, పౌర సంఘాలతో చర్చించి వారి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ముందుకుపోవాలని స్థానికులు కోరుతున్నారు.నిజామాబాద్ నందు 1974 సంవత్సరంలో పొందు పరిచిన రింగ్ రోడ్డు హైదరాబాద్ రోడ్డు నుండి వర్ని రోడ్డు వరకు అక్కడ నుండి బోధన్ రోడ్డు వరకు దాదాపు ఎనిమిది కిలోమీటర్లు ఉందని అందులో మాస్టర్ ప్లాన్ లో వర్ని రోడ్డు నుండి 4.7 కిలోమీటర్లు రద్దు చేసి, గాయత్రి నగర్ నుండి వర్నిరోడ్ వరకు ఉంచటం ఎంత వరకు సమంజసమని,ఇది బైపాస్ రోడ్డు ఎలా అవుతుందని, తాజాగా రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ శాస్త్రీయంగా లేదని ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా రోడ్లు వెడల్పు చేయడం గానీ, కొత్త రోడ్లను ప్రతిపాదించడం సరైనది కాదని, మాస్టర్ ప్లాన్ బాధితుల పక్షాన పోరాడతామని బైపాస్ రోడ్డుభాదితుల సంఘం డిమాండ్ చేస్తుంది.:నిజామాబాద్ నగరంలోని మైనారిటీ కాలనీలలో అభివృద్ధి అస్తవ్యస్తంగా ఉందని, రోడ్లు, డ్రయినేజీ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,మాస్టర్ ప్లాన్ పై జిల్లా అధికారులు తక్షణమే ప్రజలతో చర్చించాలని, నగర మాస్టర్ ప్లాన్ చట్టం కాకముందునే పౌర సమాజంతో, రాజకీయ పార్టీల అభిప్రాయాలు సూచనలు ,సలహాలు తీసుకోవాలని స్థానిక కాలని వాసులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక సంస్థలు ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలను మబ్య పెడుతూ అధికారంలోకి వస్తున్న నాయకుల తిరు మరలి.ప్రజలకు మెరుగైన వసతులతో కూడిన మాస్టర్ ప్లాన్ అమలు చేసి ప్రజలకు సౌకర్యంగా ఉండే విదంగా అంతర రహదారులు నిర్మించి ప్రజలకు మంచి పాలనా అందించి నప్పుడే నగరాలూ, పట్టణాలు అభివృద్ధి చెందుత యనేది.ప్రజల అభిప్రాయం.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వజ్రోత్సవంలో భాగంగా హరితహారం**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు21 (ప్రజాపాలన, ప్రతినిధి) : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దానిని బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడవులు మానవ మనుగడకు జీవనాధారమని, జిల్లాలో అడవుల శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. హరితహారం లో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం పెంచడంతోపాటు ఆహ్లాదం కోసం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హరితహారం లో భాగంగా పాఠశాల ఆవరణలో 250 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,డిఎఫ్ఓ దినేష్ కుమార్,రమేష్, ఎంపీడీవో శశికళ, ప్రసాద్,అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని... కూకటివేళ్లతో పెకిలిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే తెలంగాణలో దళితుడిని సీఎం చేస్తానని చెప్పారు.. కానీ ఇంత వరకు అలా జరగలేదన్నారు. మీరిచ్చిన మాట నిలబెట్టుకున్నారా..? అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ఇచ్చే టాయిలెట్లను కూడా కేసీఆర్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మళ్లీ గెలిపిస్తే కేసీఆర్ స్థానంలో కేటీఆర్ వస్తారని, అలాంటిది ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో వస్తే మరింత దారుణంగా మారుతుందని సూచించారు.

**ప్రతీ దళితుడి కుటుంబానికి రూ.10 లక్షల హామీ ఏమైంది..?**

ప్రతీ దళిత కుటుంబానికి 10 లక్షలు అందిస్తామని హుజూరాబాద్‌లో సీఎం కేసీఆర్ చెప్పారు.. ఎంత మంది దళితులకు 10 లక్షల రూపాయలు అందాయని ప్రశ్నించారు. దళితులకు 3 ఎకరాల భూమి అన్నారు.. ఎవరికైనా అందిందా..? అంటూ అమిత్ షా ఉద్వేగంతో ప్రశ్నించారు. 2014 నుంచి టీచర్ల నియామకాలు ఆపేశారని, గిరిజనులకు ఎకరం భూమి ఇస్తాను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బీజేపీ అధికారంలోకి వస్తే దొడ్డు బియ్యం మొత్తం కొంటామని, దొడ్డు బియ్యం విషయంలో తెలంగాణ ప్రభుత్వం తప్పుడు మాటలు చెబుతోందని అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాలకు పెను మార్పు నాంది**

మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాలకు పెనుమార్పునకు నాంది అన్నారు అమిత్ షా. ఇది కేవలం రాజగోపాల్ రెడ్డి చేరిక సభ కాదన్న అమిత్ షా.. వచ్చే ఎన్నికల నాటికి కేసీఆర్ వెళ్లిపోవడం ఖాయమన్నారు. తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎనిమిదేళ్ల పాలనలో కేసీఆర్ చేసిందేమీ లేదన్న అమిత్ షా.. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానని మోసగిస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ప్రధాని ఇస్తున్న టాయిలెట్లలోనూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు తప్పా.. రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు.

## విజయేంద్రప్రసాద్ తో బీజేపీ నయా స్కెచ్

హైదరాబాద్, ఆగస్టు 21 :రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ కథా రచయిత విజయేంద్ర ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. త్వరలో ఆర్ఎస్ఎస్ పై సినిమా, వెబ్ సిరీస్ తీయబోతున్నట్లు ప్రకటించారు ఆర్ఎస్ఎస్ జాతీయ సమైక్య సభ్యుడు రామ్ మాధవ్ రచించిన 'ది హిందుత్వ పారాడిగ్మ్' పుస్తక ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన విజయేంద్ర ప్రసాద్ కీలక కామెంట్స్ చేశారు. గతంలో తనకు ఆర్ఎస్ఎస్ పై ఉన్న అవగాహన వేరని అయితే ఈ సంస్థపై సినిమా కథను అందించాలని కోరడంతో తాను నాగపూర్ వెళ్లి ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించానని చెప్పారు. అక్కడ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిశానని, ఆ తర్వాత ఈ సంస్థపై తనకు ఉన్న అభిప్రాయం తప్పని తెలుసుకున్నానన్నారు.స్వయం సేవక్ సంఘ్ అంటే ఏంటో తనకు అక్కడ అర్థం అయిందని, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, శిక్షణ తనను ఆకర్షించాయని చెప్పారు. ఇంత గొప్ప సంస్థ గురించి ఇన్నాళ్లు తెలియకుండా నేను ఉన్నానా అని పశ్చాతపడ్డానన్నారు. ఈ విషయాన్ని ఇప్పుడు బహిరంగంగా చెబుతున్నానన్నారు. ఆర్ఎస్ఎస్ లేకుంటే కశ్మీర్ లేదని దేశంలోని అనేక సమస్యలపై ఆర్ఎస్ఎస్ ముందుండి పోరాటం చేస్తోందన్నారు. కశ్మీర్ ప్రాంత హిందువులపై మారణహోమాలను ఆపగలిగింది కూడా ఆర్ఎస్ఎస్ అని విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. త్వరలోనే ఈ సంస్థపై సినిమాతో పాటు వెబ్ సిరీస్ తీయబోతున్నట్లు ఈ సందర్భంగా విజయేంద్ర ప్రసాద్ ప్రకటించారు. అలాగే తాను సాధించిన విజయాల గురించి ప్రచారం చేసుకోలేక ఆర్ఎస్ఎస్ గతంలో తప్పు చేసిందని ప్రస్తుతం కూడా ఇదే తప్పు చేస్తోందని అన్నారు.ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, భజరంగి భాయిజాన్ వంటి సినిమాలకు కథ అందించిన విజయేంద్ర ప్రసాద్ తాజా ప్రకటనతో సినీ రాజకీయ ప్రముఖుల్లో ఆసక్తి నెలకొంది. టాలీవుడ్ సీనియర్ రచయిత, స్టార్ డైరెక్టర్ రాజమౌళి తండ్రిగా గుర్తింపును తెచ్చుకున్న విజయేంద్ర ప్రసాద్ సినిమాలకు ఎలాంటి కథలను అందిస్తాడో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ క్రమంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ తెలంగాణ బీజేపీ రజాకార్ ఫైల్స్ పేరుతో ఓ సినిమాను తీయబోతున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ గతంలో ప్రకటించారు. ఈ క్రమంలో విజయేంద్ర ప్రసాద్‌ను బీజేపీ రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు ఎంపిక చేసింది. ఆ తర్వాత విజయేంద్ర ప్రసాద్‌ను బండి సంజయ్, తరుణ్ ఛుగ్‌లు కలిసి శుభాకాంక్షలు చెప్పడం ఆ సమయంలో రజాకార్ ఫైల్స్ స్టోరీపై చర్చ జరిగినట్లు ప్రచారం జరిగింది. ఓ వైపు రజాకార్ ఫైల్స్ పై కథను సిద్ధం చేస్తూనే మరో వైపు ఆర్ఎస్ఎస్ పై సినిమా, వెబ్ సిరీస్ తీయబోతున్నట్లు ప్రకటించడంతో ఈ స్టోరీలు ఎలా ఉంటాయో అన్న అంశం తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠగా మారింది.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా శివారు కాలనీలు

నిజామాబాద్, ఆగస్టు 21 :వరుస హత్యాలతో బెంబేలెత్తున్న ప్రజలు. పదిరోజుల వ్యవధిలో మూడు హత్యలు.పనిపాట లేకుండా జులయ్ గా తిరుగుతూ,డబ్బుల కోసం సైకోగా మారిన యువకుడు, మద్యం మత్తులో ముగ్గురిని హత్య చేసిన సైకో,ఒంటరిగా ఉన్నవారే అతని టార్గెట్.రైల్వేస్టేషన్ల వెంట తిరుగుతూ మద్యానికి బానిస. ఎదుటివారి వద్ద డబ్బులు లాక్కొనేందుకు ఎంతకైనా తెగించ్చేవాడు. తనను ఎవరైనా తిడితే కోపంతో రగిలిపోయి అంతమొందించేవాడు. ఇలా సైకోలా మారిన ఆ యువకుడు మూడు హత్యలు చేసి చివరకు పోలీసులకు చిక్కాడు వరుస హత్యల పై ప్రత్యేక కథనం. నిజామాబాద్ జిల్లా డిచి పల్లి మండలం కమలాపూర్ గ్రామం. మహమ్మద్ షారుక్ గ్రామంలో పనిపాట లేకుండా జులాయి గా తిరిగేవాడు.. మద్యానికి బానిస అయిన షారుక్ ఎవరి దగ్గర అయిన డబ్బులు అడుక్కుని త్రాగేవాడు .కల్లు,గంజాయికి అలవాటు పడిన షారుక్ ఇంటివద్ద ఉండేవాడు కాదు.ప్రతిరోజు డిచపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో వచ్చి కల్లు అమ్మే ప్రదేశంలో ఉండేవాడు.వచ్చి పోయేవాళ్ల ను డబ్బులు అతుక్కుని కల్లు త్రాగేవాడు.డబ్బులు లేని సమయంలో కల్లు త్రాగటానికి వచ్చే వారి డబ్బులు దొంగిలించి మరి మద్యం సేవించేవాడు.ఇదే క్రమంలో బంగారు ఆభరణాలు కలిగిన వాలు కనబడిన, డబ్బులు ఎక్కువ ఉన్నవాళ్లు కనబడిన వారిని వెంబడించి దొంగిలేంచేవాడు.. అయితే డిచపల్లి మండలం లో ఈనెల 5న ఘన్ పూర్ శివారులో నర్సావ్వ అనే వృద్ధురాలు హత్య కు గురి అయింది.పోలీసులు తమదైన స్టయిల్ లో విచారణ చేపట్టారు. కల్లు కాంపౌండ్ నుండి ఆ వృద్దరలిని వెంబడించి న షారుక్ విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు.. అయితే ఆమె వద్ద నున్న డబ్బులు కోసమే ఆమె హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు షారుక్.. అయితే పోలీసులు విచారణలో మరో ఇద్దరిని తానే హత్య చేసినట్టు చెప్పాడు నిందితుడు షారుక్. మరోవైపు ఆరు నెలల క్రితం ఘన్‌పూర్‌కు చెందిన షేక్ మోసిన్‌తో కలిసి జావిద్ మద్యం తాగాడు. ఈక్రమంలో మోసిన్ అసభ్య పదజాలంతో దూషించాడు. దీంతో జావిద్‌కు విపరీతమైన కోపంతో ఆయనని నెట్టేసి బండరాయితో తలపై మోది చంపేశాడు. పర్సులో ఉన్న రూ.750 ఎత్తుకెళ్లి పోయాడు. గతేడాది రైల్వేస్టేషన్ పక్కన నిద్రపోతున్న మిట్టాపల్లికి చెందిన మహ్మద్ సల్మాన్ ఖాన్‌ను బండరాయితో తలపై మోది హత్య చేశాడు.అతని జేబులోని ఐదు వందల రూపాయలు, చేతి గడియారం దొంగిలించానని నేరం ఒప్పుకున్నాడు షారుక్ .దింతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. నిజామాబాద్.కూతవేటు దూరంలో రైల్వేస్టేషన్‌తో, జాతీయ రహదారి ఉండడంతో ఈ ఘటనలకు అనువుగా ఉంటోందని, ఈ ప్రదేశంను నేరస్థులు ఎంచుకుంటున్నారు. శివారు కాలనీల అభివృద్ధిని పట్టించుకోక పోవడంతో ఆప్రాంతాలు మరుగున పడుతూ అసాంఘిక కార్యకలాపాలకు వేదికలవుతు న్నాయన్న ఆరోపణలున్నాయి. మరోవైపు శివారులో కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు తగ్గించేందుకు గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ లు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## అడ్డగోలుగా మెడికల్ షాపులు...



హైదరాబాద్, ఆగస్టు 21 :మీకు తల తిరిగి పోతుందా?? జ్వరం వస్తోందా..? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులు భరించలేకుండా ఉన్నారా..? నిద్ర పట్టడం లేదా..? ఏం భయం లేదు. డాక్టర్లను కలవాల్సిన అవసరమే లేదు. విషయం చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులు ఇచ్చేస్తారు. ఎన్ని కావాలన్నా దొరుకుతాయి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా చాలా మెడి కల్ దుకాణాలు ఇలాగే అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాయి. జనం ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఔషధ నియంత్రణ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేయడం..చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది.వైద్యులు ప్రిస్క్రిప్షన్ రాసిస్తేనే మెడికల్ షాపుల్లో ఔషధాలు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా దుకాణదారులు పాటించడం లేదు. రోగి, బంధుమిత్రులు వచ్చి మందులు కావాలంటే ప్రిస్క్రిప్షన్ లేకున్నా ఇచ్చేస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకూడదు. ఇందులో హైడోస్, లోడోస్ ఉంటాయి. రోగ తీవ్రత, రోగి వయసును బట్టి డాక్టర్లు డోసులను నిర్ణయిస్తారు. ప్రిస్క్రిప్షన్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకు ఇవ్వాలి. రోగి మరోసారి అడిగితే ఇవ్వకూడదు. కానీ ఆ నిబంధనలు అమలు కావడం లేదు.మెడికల్ షాప్‌కి వెళ్లి అడిగితే.. ఏ మందులు ఎన్ని కావాలన్నా ఇచ్చేస్తున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొన్ని రకాల సిరప్‌లను వాడుతున్నారు. కోరెక్స్, పెన్స్డ్రిల్ వంటి ఔషధాలు కొంత మత్తు కలిగిస్తాయి. మాదకద్రవ్యాలు దొరకని సమయంలో వాటికి బానిసైనవారు ఈ సిరప్‌లను వినియోగిస్తుంటారు. ఈ తరహా సిరప్‌లను డాక్టర్ రాసి ఇస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరు ఎన్ని అడిగినా ఇచ్చేస్తున్నారు. నిషేధిత డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన ఔషధాలు లేకుంటే, వాటికి బదులుగా మరో కంపెనీ మందులను అంటగడుతున్నారు. మేడ్చల్ జిల్లాలో రిటైల్, హోల్‌సేల్ మెడికల్ షాపులు మొత్తం 1,678 వరకు ఉన్నాయి. ప్రతి రోజు చిన్న, పెద్ద దుకాణాల్లో రూ.3 వేల నుంచి రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతుంటుంది. ఇలా ప్రతి రోజు రూ. 3 కోట్ల వరకు వ్యాపారం జరుగుతుందని అంచనా. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం ప్రతి మెడికల్ షాపులో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ ఉండాలి. బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, డీ ఫార్మసీ చేసిన వారు మాత్రమే మెడికల్ దుకాణాలను నిర్వహించాలి. మెడికల్ దుకాణాలకు అనుమతి చ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మసిస్ట ఉన్నదీ లేనిదీ పరిశీలించాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు తనిఖీ సమయంలో ఫార్మసిస్టు ఉన్నారా..? లేదా?? అని పరిశీలించాలి. అయితే మామూళ్ల మత్తులో ఉన్న కొందరు ఏరియా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.అధికారుల లెక్కలు, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల నివేదికల ప్రకారం ప్రతి మెడికల్ షాపు ఫార్మసిస్ట పర్యవేక్షణలో నడుస్తుంటుంది. వాస్తవంగా లైసెన్సు మాత్రమే ఫార్మసిస్టు పేరిట ఉంటుంది. దుకాణాలను ఔషధాలపై కాస్త అవగాహన ఉన్న సిబ్బంది నిర్వహిస్తుంటారు. వీరికి తక్కువ వేతనం ఇచ్చి దోపిడీ చేస్తున్నారు. ఈ విషయమై మేడ్చల్ జిల్లా ఔషద నియంత్రణ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన కార్యాలయంలో అందుబాటులో లేరు.. ఫోన్ చేసినా స్పందించడం లేదు.

## సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మధిర ఆగస్టు 21 సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్జి ధీరజ్ కుమార్ సూచించారు. సీనియర్ సిటిజన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెన్షనర్స్ కమ్యూనిటీ హాల్ నందు న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, మరియు జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ యొక్క హక్కుల కోసం ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని, పిల్లలు వారి పట్ల వివక్ష చూపినప్పుడు బాధ్యతారహితంగా వ్యవహరించప్పుడు వాళ్ళ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి శనివారం లోక్ అదాలత్ సందర్భంగా సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చినట్లయితే, ప్రతివాదులని పిలిపించి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని , సీనియర్ సిటిజన్స్ వారి యొక్క హక్కులను తెలుసుకొని, సాధన కోసం కృషి చేసినట్లు అయితే కచ్చితంగా న్యాయం అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చెన్నంశెట్టి నందయ్య, కామేశ్వరరావు కోర్టు సూపరిండెండెంట్ ఎంవి సత్యనారాయణ, వెంకన్న లీగల్ సెల్ కార్యదర్శి సూర్యనారాయణ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ వైఖరి ఆడలేక మద్దెలఓడు అన్నట్లుంది



మునుగోడు: సీఎం కేసీఆర్ వైఖరి ఆడలేక మద్దెలఓడు అన్నట్లుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. బీజేపీ నిర్వహించిన సభలో పాల్గొన్న ఆయన టీఆర్ఎస్ నిర్వహించిన సభలో జనం లేక వెలవెలబోయిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు మోదీ కృషి చేస్తున్నారన్నారు. ధాన్యం కొనకుండా కేసీఆర్ రైతులను ఇబ్బంది పెట్టారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ పాలనను కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. నయా నిజాం మెడలు వంచేది బీజేపీ మాత్రమేనని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

# సమస్యలకు వలయాలుగా వర్సిటీలు




హైదరాబాద్, ఆగస్టు 21 :నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి పోరు బాట పట్టారు. వర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నిరసన చేస్తున్నారు. సమస్యలను రిజిస్ట్రార్, వీసీ దృష్టికి తీసుకు వెళ్లినా కనీసం స్పందించడం లేదని విద్యార్థులు ఆరోపించారు. కనీస వసతులపై కూడా పట్టించుకోవటం లేదని విద్యార్థులు నిరసనకు దిగారు. గడిచిన ఎడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. నాడు 113 నాన్ టీచింగ్ స్టాఫ్ నియమాకాలపై పెద్ద దుమారం చెలరేగింది. దానితో నాటి రిజిస్ట్రార్ కనకయ్య పదవిని కోల్పోయాడు.కొత్త రిజిస్ట్రార్‌గా శివశంకర్‌ను నియమించారు. కానీ యూనివర్సిటీ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా మారాయి. కనీసం పాలకమండలి సమావేశం జరుగక దాదాపు 10 నెలలు గడుస్తుంది. యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా శివశంకర్ నియమాకంను ఉన్నత విద్యామండలి అనుమతించలేదని నవీన్ మిట్టల్ లేఖ రాసిన దానిపై ఇప్పటి వరకు క్లారిటీ లేదు. ఇటీవల కాలంలో యూనివర్సిటీలో సామాగ్రి కొనుగోళ్లు కోట్లలో జరిగిన ఈసీ అనుమతించలేదని, టెండర్లు పిలువలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా సదస్సుపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.ఇటీవల జిల్లా పొరుగున ఉన్న బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు చేసిన ఆందోళన ప్రభుత్వాన్ని కదిలించింది. ట్రిపుల్ ఐటి విద్యార్థులు చేసిన ఆందోళనతో విద్యాలయంకు నిధులతో పాటు వీసీ, రిజిస్ట్రార్లను నియమించిన విషయం తెల్సిందే. రాజకీయ పార్టీలు సైతం యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతు పలికిన విషయం విధితమే. జిల్లాకు చెందిన వివిధ విద్యార్థి సంఘాలు సైతం బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నాయి. ఆనాడు బాసర విద్యార్థులు ఆందోళన జరుగుతుండగానే డిచ్ పల్లి తెలంగాణ యూనివర్సిటీలోని నిరసనలు నిర్వహించారు. ఇటీవల కాలంలో యూనివర్సిటీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో విద్యార్థులు మరోసారి తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళనకు పిలుపునిచ్చారు.కనీస సౌకర్యాలు లేకుండా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని వీసీ చెబుతున్నారని, కానీ కనీసం ఇంటర్నెట్ వసతి లేకపోతే పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లకు అంబులెన్స్ సౌకర్యం లేదని, ఫుల్ టైం ఎంబీబీఎస్ వైద్యుడు ఉండాలని కోరుతున్నారు. హాస్టళ్లలో జనరేటర్ కావాలని, క్రీడా మైదానాన్ని బాగు చేయించాలని, బాలికల హాస్టళ్లలో కోతుల బెడద లేకుండా చూడాలని, రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయించాలంటున్నారు. ఆడిటోరియం నిర్మాణం చేపట్టాలని, విద్యార్థుల సమస్యలు వీసీకి నవ్వులాటగా ఉందని, అంతర్జాతీయ కాన్ఫరెన్స్ పేరుతో లక్షలు వృథా చేశారని, నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని ప్రధాన డిమాండ్లు లేవనెత్తుకున్నారు.తెలంగాణ యూనివర్సిటీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ప్రధాన గేటు వద్ద ఆందోళన చేసిన విద్యార్థులు.. రెండవ రోజు రిజిస్ట్రార్ గెస్ట్ హౌజ్‌ను ముట్టడించారు. గెస్ట్ హౌజ్ వద్ద చర్చలకు వచ్చిన యూనివర్సిటీ పీఆర్వో, అకాడమిక్ సెల్ డైరెక్టర్ గో బ్యాక్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించకుండా, పాలక మండలి సమావేశాలు జరుగకుండా విద్యార్థుల సమస్యలు ఏ విధంగా పరిష్కారమౌతాయని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. యూనివర్సిటీకి గవర్నర్ వచ్చినా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిగాని, ప్రజాప్రతినిధులు గాని రాకుండా సమస్యలు పరిష్కారంకు నోచుకోవని ఆవేదన వ్యక్తం చేశారు. వీసీ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధ‘తం చేస్తామని హెచ్చరించారు.

# రామంతాపూర్ నారాయణ కాలేజ్ ఘటనపై మంత్రి సబిత సీరియస్..



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి:రామంతాపూర్ నారాయణ కాలేజ్ ఘటనపై మంత్రి సబిత సీరియస్ అయ్యారు. ఈ కాలేజీలో ఇంటర్ పూర్తైన సాయి నారాయణ అనే విద్యార్థి స్టూడెంట్ యూనియన్ లీడర్ సందీప్‌తో కలిసి టీసీ కోసం ప్రిన్సిపాల్ గదికి వెళ్లాడు. డ్యూ ఉన్న రూ. 16,000ల ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తామని ప్రిన్సిపాల్ సుధాకర్ చెప్పాడు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్‌కు, స్టూడెంట్ యూనియన్ లీడర్ సందీప్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో సందీప్ ప్రిన్సిపాల్ ఎదుటే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో సందీప్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సందీప్ సహా వెంకటేష్‌చారీ, కాలేజ్ ఏవో అశోక్‌కు డీఆర్‌డీవో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీపై దాడి చేయగా అద్దాలు పగిలిపోయాయి. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నౌలకొనడంతో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు.కాగా ఈ ఘటనపై స్పందించిన తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఇంటర్ బోర్డు కార్యదర్శిని ఆదేశించారు. విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి సబితా అధికారులను ఆదేశించారు.

# మూడేళ్లలోనే 7 కోట్ల కుటుంబాలకు తాగునీరు

న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఆగస్టు నాటికి 10 కోట్ల ఇళ్లను ట్యాప్ వాటర్ కనెక్షన్లతో అనుసంధించామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. స్వర్ణయుగానికి ఇంతకన్నా మంచి ప్రారంభం ఉండదని వ్యాఖ్యానించారు. ఇంటింటికి నీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో ఇది పెద్ద విజయం అని ఆయన అన్నారు. జల్ జీవన్ మిషన్ కింద కేవలం మూడేళ్లలోనే 7 కోట్ల కుటుంబాలు మంచినీటి సదుపాయాన్ని పొందాయని అన్నారు.దేశంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు 100 శాతం మంచినీటి సరఫరాను అందించిన రాష్ట్రంగా గోవా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రసంగించారు. పనాజీలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ హాజరయ్యారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన ఏడు దశాబ్ధాల్లో 3 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా నీటిని అందిస్తే.. కేవలం జల్ జీవన్ మిషన్ ద్వారా మా ప్రభుత్వం మూడేళ్లలోనే 7 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా నీటిని అందించిందని ప్రధాని మోదీ అన్నారు.10 కోట్ల మైలురాయికి చేరడం.. నీటి సదుపాయాన్ని అందించడం కేంద్ర యొక్క నిబద్ధతకు నిదర్శనం అని.. మేము ఇంతమంది ప్రజలను కష్టాల్లో ఉంచలేమని ఆయన అన్నారు. ప్రజల భాగస్వామ్యం, రాజకీయ సంకల్పం, వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడం వల్లే జల్ జీవన్ మిషన్ విజయవంతం అయిందని మోదీ అన్నారు.గోవాతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలు డామన్ డయ్యూ, దాద్రానగర్ హావేలీని కూడా వంద శాతం నల్లానీరు అందుతోంది. జూలై 2024 నాటికి దేశంలో ప్రతీ గ్రామీణ కుటుంబానికి జల్ జీవన్ మిషన్ కింద తాగునీటిని అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రాల్లో లక్ష గ్రామాలు ఓడిఎఫ్( బహిరంగ మలవిసర్జన రహిత) గ్రామాలుగా మారాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ఓడిఎఫ్ ప్లస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఓడిఎఫ్ ప్లస్.. టాయిలెట్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, గ్రే వాటర్ మేనేజ్మెంట్ మొదలైన పారిశుధ్య లక్ష్యాలను గ్రామాలు చేరుకునేలా ప్రోత్స

# శ్రీకృష్ణుడిని అవమానించిన అమెజాన్..

న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్‌పై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. హిందూ దేవుళ్లను కించపరిచేలా అమెజాన్ కొన్ని వస్తువులను విక్రయిస్తుందని ఆరోపిస్తూ బాయ్ కాట్ అమోజాన్ హాష్ ట్యాగ్‌తో ట్వీట్లు చేస్తున్నారు. స్వస్తిక్ గుర్తుతో ఫ్లోర్ మ్యాట్స్‌తో పాటు కృష్ణాష్టమి పండగ సందర్భంగా శ్రీకృష్ణుడిని అవమానించేలా పోస్టర్లను అమెజాన్‌లో ఆన్‌లైన్‌లో అమ్మకానికి ఉంచిందని నెటిజన్‌లు మండిపడుతున్నారు. అభ్యంతర కరమైన ఫోటోలను షేర్ చేసి హిందువుల మనోభావాల్ని అమెజాన్ దెబ్బతీసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన రాధాకృష్ణుల బంధాన్ని, ప్రేమను అమెజాన్ అవమానించిందని.. అసలు ఇలాంటి అసభ్య చిత్రాలను విక్రయించే ధైర్యం అమెజాన్ ఎలా చేస్తుందని ప్రశ్నిస్తున్నారు.అటు వెంటనే అమెజాన్‌లో ఆన్‌లైన్‌లో ఉంచిన ఆయా పోస్టర్లను తొలగించి ఇలాంటివి రిపీట్ కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ నెటిజన్‌లు పోస్టులు పెడుతున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పేరుతో అమెజాన్ 20 శాతం సేల్ అంటూ కొన్ని చిత్రాలను అమ్మకానికి పెట్టింది. ఈ సందర్భంగా వెబ్‌సైట్‌లో రాధతో శ్రీకృష్ణుడు ఉన్న అశ్లీల పెయింటింగ్‌ను విక్రయించడంపై హిందూ జాగృతి సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెజాన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బెంగుళూరులోని సుబ్రమణ్య నగర్ పోలీస్ స్టేషన్‌లో హిందూ జాగృతి సంస్థ నేతలు ఫిర్యాదు చేశారు.

# సింగరేణి కార్మికుడి దారుణ హత్య

## నిందితుల కోసం రెండు బృందాల గాలింపు

గోదావరిఖని, ప్రజాపాలన ప్రతినిధి: ఓ సింగరేణి కార్మికుడిని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హతమార్చారు. హంతకులు రెండు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి వచ్చారని సమాచారం. ఘటన శనివారం తెల్లవారు జామున పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గంగ నగర్ లో చోటు చేసుకుంది. అయితే అందరు గుర్తు తెలియని ఆయుధంతో తలపై పొడిచి చంపారు అనుకుంటూ ఉండగా మరో విషయం వెలుగలోకి వచ్చింది. శ్రీరాంపుర్ అర్ కే 7 లో జనరల్ మజ్దూర్ గా పని చేస్తున్న కొరకొప్పుల రాజేందర్ అనే కార్మికుడిని తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బెడ్ పై పడుకొని ఉన్న రాజేందర్ ను తల భాగంలో గన్ తో 2 రౌండ్లు కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అంతకుముందే మృతుడి భార్య రవళి బాత్ రూమ్ కు బయటకు వచ్చింది. ఘటన స్థలాన్ని పెద్దపల్లి డీసీపీ రూపేష్ పరిశీలించారు. నిందితులు ఉపయోగించిన గన్ కు లైసెన్స్ ఉందా..లేదా అని విచారిస్తున్నామని, నిందితుల కోసం 2 పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నారని డీసీపీ తెలిపారు. దీంతో పాటు గత వారం రోజుల కిందట సైతం ఇంటికి కరెంట్ షాక్ పెట్టి రాజేందర్ ను హత్య చేయడానికి ప్రయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటన స్థలం వద్ద ఏసీపీ గిరి ప్రసాద్. ఒకటవ పట్టణ సీఐలు రమేష్ బాబు. రాజ్ కుమార్ గౌడ్ లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**TELANGANA STATE WAQF BOARD**
Razack Manzil Waqf, Haj House Building, Nampally, Hyderabad.

F.No.13/TOW/GUDUR/NLG/2020/Z-III Date: 03-08-2022

**:: NOTIFICATION ::**

Sub:- TSWB - Zone - IIII Towaliath Section - Yadadri Bhongir District - Gudur (Mandal & Village ) -Masjid in side Abadi - Request for appointment of Mutawalli - Claims & objections called for - Reg.

Ref:- 1. Representation from Mohammed Haji, Dated: 17-12-2019.
2. Report from Inspector Auditor Waqfs, Yadadri Bhongir Dist, dt: 12-07-2022.
3. Note order of the Hon'ble Chairman, T.S.W.B.

The subject Waqf Institution namely Masjid inside abadi Area 108 Sq. Feet, with its attached properties covered with Sy. No. 2, 15, 121, 310, 311, 312 and 313, to an extent of Ac. Dry 5-25, Wet 9-22 is a notified Waqf Published in the A.P. Gazette No. 9-A, Dated: 01-03-1990 at Page No. 741 Sl. No.16470 under the Muthawalli ship of Sir. Bande Ali.

Through reference 1st cited, Sri. Mohammed Haji S/o. Mohammed Ismail has filed representation with a request to appoint him as a Mutawalli of subject Waqf Institution on Hereditary basis.

Through reference 2nd cited, the request of the applicant may be consider and taken legal opinion or which deem fit by the Higher Authority subject Waqf Institution.

Therefore, any person (or) persons having any right over the claim of Mutawalliship of subject Waqf Institution may file their claims & objections before the undersigned with in a period of (15) days from the date of publication of this notification along with documentary evidence if any failing which matter will be decided on the basis of record & material available.

Sd/-
CHIEF EXECUTIVE OFFICER

# స్వచ్ఛ భారత్ నిధుల్లో గోల్ మాల్

వరంగల్, ఆగస్టు 21 :నర్సంపేట మునిసిపాలిటీలో నిధుల వినియోగంలో గోల్‌మాల్ జరిగినట్లు సమాచారం. 2014 నుంచి 2022 వరకు స్వచ్ఛ భారత్ కింద మంజూరైన నిధులు దుర్వినియోగం జరిగినట్లుగా తెలుస్తోంది. స్వచ్ఛ భారత్ నిధులతో జరిగిన పారిశుధ్య సామగ్రి కొనుగోళ్లు, పనుల్లో అక్రమాలు జరిగినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు కొన్ని పనులను నామమాత్రంగా కొనసాగించి రికార్డుల్లో అధిక వ్యయాలను నమోదు చేసినట్లుగా కూడా తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో మునిసిపాలిటీలో కీలక హోదాలో ఉన్న అధికారే నడిపినట్లుగా సమాచారం. సదరు అధికారి కనుసన్నల్లోనే నిధుల వ్యయంలో తీవ్ర అవినీతి చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి 2014 - 2022 వరకు స్వచ్ఛ భారత్ పథకం కింద నర్సంపేట మునిసిపాలిటీకి రూ. 4కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటిలో రూ.3 కోట్ల 47లక్షలు ఖర్చయినట్లు రికార్డుల్లో నమోదైంది. మిగిలిన మొత్తం ఖర్చు చేయకుండా మునిసిపాలిటీ ఖాతాలోనే ఉండిపోయినట్లుగా తెలుస్తోంది. రూ.3.47కోట్ల నిధులతో నర్సంపేట పట్టణంలో పచ్చదనం, పారిశుధ్యం పెంపొందించేందుకు జరిగిన అభివృద్ధి, సామగ్రి కొనుగోళ్లు ఎంత అన్నది కూడా మునిసిపాలిటీ అధికారులు వెల్లడించకుండా గోప్యంగా ఉంచుతుండటం ఈ అనుమానాలను మరింత పెంచుతోంది. వాస్తవానికి పట్టణంలోని కాలనీల్లో పారిశుధ్యం ప్రధాన ఎజెండాగా పనులు చేపట్టాల్సి ఉంది. ఆరుబయట చెత్త వేయడం, ఆరు బయట మల, మూత్ర విసర్జన, తడి- పొడి చెత్తను వేరు చేయడం, డ్రైనేజీ సమస్యలు ప్రధానంగా ఉంటాయి. ఈ నిధులతో చెత్త తరలించడానికి ట్రాక్టర్లు, సైకిళ్ళు, ట్రాలీలు, మున్సిపాలిటీ సిబ్బందికి అవసరమైన శుభ్రతకు ఉపయోగించే పరికరాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. క్రమం తప్పకుండా కాలనీల్లోని తడి, పొడి చెత్తను వేరు చేసేలా సిబ్బందిని, సరిపడా వాహనాలను సమకూర్చాల్సి ఉంటుంది. కానీ నర్సంపేట మునిసిపాలిటీకి మంజూరైన నిధులు ఖర్చయిపోయినట్లు అధికారుల రికార్డుల్లో రాసేసినా.. ఈ నిధుల వ్యయంతో చేపట్టిన పనులు, సామగ్రి




కనిపించకపోవడం గమనార్హం. మున్సిపల్ కార్యాలయంలోని ఓ ముఖ్య అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా ప్రజాప్రతినిధి సహకారంతో చర్యల నుంచి తప్పించుకుంటున్నట్లు సమాచారం.పట్టణాల్లోని చెత్త ప్రక్షాళన లక్ష్యంగా స్వచ్ఛ భారత్ 2అక్టోబర్, 2014 న మొదలైంది. నాటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూరుస్తూ వస్తోంది. నర్సంపేట పట్టణంలోని కాలనీల్లో పారిశుధ్యం మెరుగుపడలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితులున్నాయి. కోట్ల ప్రజాధనం ప్రభుత్వాలు వెచ్చిస్తున్నా ఆ ఫలాలు సామాన్య ప్రజలకు చేరడం లేదు. ఒకప్పుడు ఉన్న మురికి కాలువలే ఇప్పుడూ ఉన్నాయి. అదే దుర్గంధం, అదే మురికి నీరు. మౌలిక సౌకర్యాల కల్పన దేవుడెరుగు కనీసం పారిశుద్యం పట్ల కనీస శ్రద్ధ లేకపోవడం ఏంటని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ భారత్ నిధుల వినియోగంపై మునిసిపల్ అండ్ అడ్మిస్ట్రేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపితే అక్రమాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని నర్సంపేట పట్టణ వాసులు పేర్కొంటున్నారు. స్వచ్ఛ భారత్ నిధుల్లో గోల్ మాల్ జరిగాయని చర్చ జరుగుతున్న నేపథ్యంలో నర్సంపేట మున్సిపల్ కమిషనర్ వెంకట స్వామిని వివరణ కోరగా.. నేను మొదటి నుండి లేనన్నారు. ఇటీవలే వచ్చానని పూర్తి వివరాలు తెలియదన్నారు. అకౌంట్ సెక్షన్‌లో వివరాలు ఉంటాయన్నారు. ఈ రోజు ఆ సెక్షన్ వాళ్ళు అందుబాటులో లేరని, మరోరోజు వస్తే చూసి చెప్తామన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 22, ఆగష్టు 2022

# ఇకపై ఇంపాక్ట్ ఫీజు మోత...

ఇప్పటికే అనేక పన్నులతో సతమతమౌతున్న ప్రజలపై జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇంపాక్ట్ ఫీజు భారం మోపింది. నగర, పట్టణ ప్రజలతో పాటు, వివిధ నగరాభివృద్ధి సంస్థల పరిధి లోకి వచ్చే గ్రామాలకు సైతం ఇంపాక్ట్ ఫీజు వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం 60 అడుగులు, 150 అడుగుల కంటే ఎక్కువ వెడల్పున్న మాస్టర్ ప్లాన్ రోడ్లు, జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, రాష్ట్ర రహదారులు, రింగురోడ్లు ఆనుకుని పక్కనే నిర్మించే భవనాలన్నింటితో పాటు, ఇప్పటికే ఉన్న రహదారులతోపాటు నిర్మాణంలో ఉన్న రహదారులు, కొత్తగా రహదారుల నిర్మాణానికి భూసేకరణ దశలో ఉన్న చోట కూడా ఇంపాక్ట్ ఫీజు అమలు చేస్తున్నట్లు జీవోలో పేర్కొన్నారు. ఇంపాక్ట్ ఫీజు అంటే? నగరాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలో ఇళ్ళు లేదా వ్యాపార వాణిజ్య, భవనాలు నిర్మించుకోవాలంటే ముందుగా ఆయా స్థానిక సంస్థల నుండి బిల్డింగ్ ప్లాన్ తీసుకోవాలి. ఈ ప్లాను కోసం బిల్డింగ్ లైసెన్స్ ఫీజు, బెటర్‌మెంట్ ఫీజు, డెవలప్‌మెంట్ చార్జీలు, డ్రైనేజ్, వాటర్ చార్జీల పేర రుసుములు చెల్లించుకోవాలి. అనుమతులు లేని లేఅవుట్‌లో చేస్తున్న నిర్మాణాలకైతే ఈ చార్జీలకు అదనంగా 14 శాతం ఓపెన్ స్పేస్ సర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఇంపాక్ట్ ఫీజు దీనికి అదనంగా చెల్లించాలి. ఆ తరువాత బిల్డింగ్ ప్లాన్ మంజూరు చేస్తారు. ఇప్పుడు ఈ రుసుములతో పాటు బిల్డింగ్ ప్లాన్ కోసం అదనంగా ఇంపాక్ట్ ఫీజు కూడా స్థానిక సంస్థలకు చెల్లించుకోవాలి. ఇంపాక్ట్ ఫీజు మీద ప్రభుత్వ వాదనేమిటంటే ప్రభుత్వం పెద్ద పెద్ద రహదారుల నిర్మాణ ప్రభావం వల్ల రహదారులకు ఇరువైపుల వున్న మరియు దానికి దగ్గరలో వున్న భూములకు పెద్ద ఎత్తున రేట్లు పెరుగుతున్నాయి. ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టే వారు వ్యాపార వాణిజ్యాలు లేదా అద్దెల ద్వారా ఎక్కువ ఆదాయం లేదా లాభాలు పొందుతున్నారు. అలాగే పెద్ద రహదారుల నిర్మాణానికి ఎక్కువ ఖర్చు కూడా అవుతున్నది. అందువల్ల పెద్ద రహదారుల పక్కన నిర్మించే నిర్మాణాలన్నింటికి ఇంపాక్ట్ ఫీజు పేర అదనపు ఫీజులు స్థానిక సంస్థలకు చెల్లించుకోవాలని, దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రత్యేక ఖాతాలో వేసి రహదారుల విస్తరణ, లింక్ రోడ్లు నిర్మాణం, జంక్షన్‌ల అభివృద్ధి, ఫ్లై ఓవర్లు నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రభుత్వం పేర్కొంటున్నది. ఇంపాక్ట్ ఫీజు భారం ప్రస్తుతం ఏడాదికి రూ. 600 కోట్లు రాష్ట్ర ప్రజలపై పడుతుందని అంచనా. ఉదాహరణకు విశాఖపట్నం-మధురవాడ మధ్య జాతీయ రహదారికి ఇరువైపులా 2 వేల చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణానికి ప్లాన్ కోసం జివిఎంసి ఇప్పటి వరకు సగటున రూ. లక్షా ముప్పై వేలు వసూలు చేస్తోంది. ఇంపాక్ట్ ఫీజు కింద ఇప్పుడు ఎస్.ఎఫ్.టి కి రూ. 75 చొప్పున రూ. లక్షా యాభై వేలు అదనంగా చెల్లించుకోవాలి. ఈ విధంగా ప్రస్తుతం భవన నిర్మాణాల అనుమతులకు చెల్లిస్తున్న ఫీజులపై సగటున రూ. లక్ష నుంచి రూ. 3 లక్షల అదనపు భారం ప్రజలపై పడనుంది. అలాగే 150 అడుగుల రహదారులకు సంబంధించి రహదారి ఇరువైపుల మాత్రమే కాకుండా రహదారికి 250 మీటర్ల దూరం వరకు ఇంపాక్ట్ ఫీజు చెల్లించుకోవాలి. ఇంపాక్ట్ ఫీజు స్థిరంగా ఉండదు. ప్రతి ఏడాది భూములు, రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతుంటారు. దీనితో పాటు ఇంపాక్ట్ ఫీజు కూడా పెరుగుతుంది. ఇంపాక్ట్ ఫీజుతో పాటు బిల్డింగ్ ప్లాన్‌ల కోసం చెల్లించే బిల్డింగ్ లైసెన్స్ ఫీజు, బెటర్‌మెంట్ ఫీజు, డెవలప్‌మెంట్ చార్జీలు, డ్రైనేజీ, వాటర్ చార్జీలు కూడా ప్రతి ఏడాది పెరుగుతాయి. ఇవి ప్రజలకు మోయలేని భారంగా మారనున్నాయి. అలాగే ఈ చర్య భవన నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్‌పై కూడా దుష్ప్రభావం చూపుతుంది. అరవై అడుగుల వెడల్పు రహదారి ఇరువైపుల అనే నిబంధన కూడా శాశ్వతంగా అలానే వుండదు. దీనిని కూడా రహదారి నుండి 250 మీటర్ల దూరం వరకు విస్తరించొచ్చు. ప్రస్తుత 60 అడుగుల నుండి 30 అడుగుల రహదారులకు, రియల్ ఎస్టేట్ల లే అవుట్లకు కూడా ఈ ఫీజును వర్తింపచేయొచ్చు. రహదారులతో సంబంధం లేకుండా కూడా ఇంపాక్ట్ ఫీజును విస్తరించే ప్రమాదం వుంది. నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలలో ప్రధాన వ్యాపార, వాణిజ్య ప్రాంతాలు, మార్కెట్లు, బస్, రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, మధ్య తరగతి కాలనీలు ఇలా అనేక ప్రాంతాల్లో కూడా ఇంపాక్ట్ ఫీజును భవిష్యత్తులో అమలు చేయొచ్చు. ఎందుకంటే ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు ఎక్కువగా వుంటాయి. అలాగే ప్రస్తుతం ఈ ఫీజును నిర్మాణ ప్లాన్ల సందర్భంగానే వసూలు చేయాలని నిర్ణయించారు. భవిష్యత్తులో నిర్మాణం అనంతరం కూడా ఆస్తి పన్నుతో పాటు ప్రతి ఏడాది ఇంపాక్ట్ ఫీజు కూడా వసూలు చేసే ప్రమాదం వుంది. ప్రభుత్వ వాదనలో వాస్తవం లేదు. బిల్డింగ్ ప్లాన్ల సందర్భంగా రహదారుల అభివృద్ధి రుసుములతో పాటు వివిధ రకాల చార్జీలు స్థానిక సంస్థలకు చెల్లిస్తున్నారు. భవనాల నిర్మాణం అనంతరం ఆ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజ్, పారిశుధ్యం, విద్యా, వైద్యం, పార్కులు, గ్రంథాలయాలు, ఆట స్థలాలు, స్టేడియంలు, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లు తదితర సదుపాయాల కల్పన కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం తిరిగి భవన నిర్మాణాలపై అదనంగా ఇంపాక్ట్ ఫీజు వేయటం అంటే ప్రజల నుండి అదనంగా ఆదాయాన్ని గుంజటమే. ఇంపాక్ట్ ఫీజు అనేది ప్రపంచ బ్యాంకు పట్టణ సంస్కరణల్లో ఒకటి. చాలాకాలం నుండి పట్టణ ప్రాంతాల్లో ఇంపాక్ట్ ఫీజును అమలు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సంస్కరణల అమలుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. ఒక్కొక్కటి అమలుకు ముందుకు తెస్తున్నది. చాలా రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని వ్యతిరేకిస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రం లోని వైసిపి ప్రభుత్వం మాత్రం బిజెపి కి లొంగిపోయి ఈ సంస్కరణల అమలుకు పూనుకుంది. ఇటీవల రాష్ట్రంలో అమలులో ఉన్న ఇంటి అద్దె విలువ ఆధారంగా ఆస్తి పన్ను విధించే పద్ధతిని రద్దు చేసి ఆస్తి యొక్క మార్కెట్ విలువ ఆధారంగా ఆస్తి పన్ను విధించే పద్ధతిని అమలు లోకి తెచ్చారు. ఆస్తి విలువ పెరుగుదలతో పాటు ప్రతి ఏడాది ఆస్తిపన్ను పెరిగేలా నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పద్ధతిని అమలు లోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నది. భవిష్యత్తులో ఆస్తి పన్నును ఆస్తి విలువలో కనీసం ఒక శాతానికి తీసుకెటళ్లాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అలాగే మంచి నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, చెత్త సేకరణ, తరలింపుకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రజల దగ్గర నుండి రాబట్టాలని కేంద్ర బిజెపి సర్కారు విధించిన మరో షరతు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదించి అమలుకు పూనుకున్నది. రాష్ట్రవ్యాప్తంగా చెత్తపై చార్జీలు విధించింది. మురుగు నీటి చార్జీల అమలుకు పూనుకున్నది. అనేక పట్టణాలు, నగరాల్లో నీటి చార్జీలు పెంచింది. ఇప్పుడు కొన్ని నగరాల్లో 24 గంటల మంచినీళ్ల పేర కుళాయిలకు మీటర్లు బిగించి నీటి చార్జీలు పెంచుతున్నది. అలాగే ఈ సేవలను ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ పేర 5 నుండి పదేళ్ల పాటు ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం ప్రారంభించారు. ప్రతి పౌర సేవకు అయ్యే ఖర్చును ప్రజల నుండి వసూలు చేయాలనే ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాన్ని అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.

# పంచవర్ణాల 'పరిపూర్ణ' జీవితం



నంబూరి పరిపూర్ణ జీవితం అరుదైనది, అర్ధవంతమైనదీ. లిబరల్ సెక్యులర్ సోషలిస్ట్ దళిత మహిళా స్రవంతుల ప్రయాణాలకు సంబంధించిన కొన్ని విలువైన అనుభవాల మూట. గూడవల్లి రామబ్రహ్మం నుంచి గుర్రం జాషువా దాకా ఎంతోమందితో వైవిధ్యభరితమైన అనుభవాలున్న వైడ్ కాన్వాస్ ఆమె జీవితం. ఆమె ఆత్మకథ చదువుతున్నపుడు భలే అనిపించింది. కొన్ని చోట్ల భళిరా అనిపించింది. చరిత్ర పుస్తకాల్లో మాత్రమే సాధ్యమయ్యే మనిషి మన మధ్యనే ఉన్నట్టు అనిపించింది. 1941లో భక్త ప్రహ్లాద సినిమాలో (ఎస్వీ రంగారావు ఫేమ్ 1967 భక్త ప్రహ్లాద కాదు. 1931 నాటి తొలి టాకీ భక్త ప్రహ్లాద కూడా కాదు. పరిపూర్ణ నటించిన శోభనాచల పిక్చర్స్ వారి భక్త ప్రహ్లాద- 1942లో విడుదలైంది) ప్రహ్లాదుడిగా నటించిన మనిషి ఆమె. జి.వరలక్ష్మి పెద్ద ప్రహ్లాదుడైతే ఈమె చిన్న ప్రహ్లాదుడు. జి. వరలక్ష్మి గోరుముద్దలు తిని పెరిగిన బాల్యం. దామెర్ల రామారావు కళాసృష్టిలో భాగమైన ఆయన భార్య సత్యవాణి పరిపూర్ణ గారికి డ్రాయింగ్ టీచర్. డిగ్రీ రోజుల్లో నేను దర్శి చెంచయ్య గురించి గదర్ ఉద్యమం గురించి చదివి ఉన్నా. నా వరకు ఆయన చరిత్ర. అట్లాంటి దర్శి చెంచయ్య ఇంట కొంతకాలం ఉండి ఆయన ప్రేమాభిమానాలు పుష్కలంగా పొంది, ఆయన పిల్లలతో పాటుగా చదువుకున్న వ్యక్తి పరిపూర్ణ. దర్శి చెంచయ్యతో పాటు కడలూరు జైల్లో ఉన్న దగ్గరి స్నేహితుడు నంబూరి శ్రీనివాసరావు పరిపూర్ణ అన్నయ్య. ఆమెను చదివిన తర్వాతే చెంచయ్య, జాషువా ఇంత దగ్గరి కాలం వారా అనిపించింది. అట్లాంటి చారిత్రక పాత్రలను రక్తమాంసాలతో రిలేట్ చేసుకునే అవకాశమిచ్చారు పరిపూర్ణ. పరిపూర్ణ జీవితం దానికదే ప్రత్యేకమైనది. 'మా నాయన నంబూరి లక్ష్మయ్య, అమ్మ లక్ష్మమ్మలు బతుకుదెరువు కోసం బొమ్ములూరు చేరారు. ఒక గ్రాంటు స్కూలును నెలకొల్పుకున్నారు' అని రాశారు పరిపూర్ణ. 'మాలపల్లికి కుడి వైపున సౌత్ ఇండియన్ చర్చి బడి, ఎడమవైపున కేథలిక్ శాఖ బడి. నా చదువు నాలుగవ తరగతి వరకూ చర్చిబడిలో సాగింది' అని కూడా. ఎప్పటి సంగతులివి. 1930కి ముందు వెనుక సంగతులు. 'ఆ నాటి బ్రిటీష్ పాలకులు గ్రామాల్లో అక్షరాస్యత కల్పించే సదుద్దేశంతోనేమో బొత్తిగా విద్యా వికాసాలు లేని మాల మాదిగ పల్లెల్లో గ్రాంటు స్కూళ్ల పేర ఎలిమెంటరీ స్కూళు ప్రారంభించారు' అని నేపథ్యం ఇచ్చారు పరిపూర్ణ. ఈ పరిణామం గురించి కల్యాణ్ రావు తన అంటరాని వసంతంలో సుదీర్ఘంగా వివరించి ఉన్నారు. అలాగే బ్రహ్మసామాజికుడైన పిఠాపురం రాజా గురించి 'కులమత ప్రాంతాల ప్రస్తావన అన్నది అసలేమాత్రం ఉండకపోవడంతో పిల్లల మనుగడ ఎలాంటి విభేద వివక్షతలకు తావులేకుండా కొనసాగుతూ ఉండేది. ఈ పిల్లలకు ఏకేశ్వరోపాసన తప్ప కులమతాల గురించి తెలీదు' అని సానుకూలంగా రాసుకొచ్చారు. బ్రిటీషు వారి పాలనలో ఉండిన కోస్తా తీరం ఆనాడు అనేకానేక ప్రయోగాలకు కార్యశాల. బ్రిటీష్ వారి ఆధునిక చట్టాలు, కిందనుంచి పోరాటాలు పైనుంచి అభ్యుదయ భావాలున్న వారి ప్రయోగాలు నేలను కదలబార్చిన కాలం. బహుశా వ్యవస్థ అంతకుముందున్న దశ నుంచి మరో దశలోకి ప్రయాణిస్తున్న కాలం. 1931లో సాపేక్షంగా మధ్యతరగతికి చెందిన మాలదాసర్ల కుటుంబంలో పుట్టిన పరిపూర్ణ, తన తాతలు అప్పటికే కవులుగా ప్రసిద్ధి పొంది ఉన్నారని రాశారు. మాల కులంలో ఈ దాసరి శాఖకు సంబంధించిన వైష్ణవ మూలాలను, రామానుజుల ఉద్దేశ్యాలను పూర్తి సానుకూల దృక్పథం నుంచి రాశారు పరిపూర్ణ. 'మేం కులరీత్యా దళితులం. మతరీత్యా వైష్ణవులం. సింపుల్‌గా దాసులు అంటారు మమ్మల్ని. ఈ కుటుంబాల మగవారి వృత్తి పౌరోహిత్యం. పంచాంగం చెప్పడం, ఆయుర్వేద వైద్యం చేయడం అనుబంధ వృత్తులు. ఇరవయ్యో శతాబ్దపు సగకాలం వరకూ పల్లె ప్రాంతాల చిన్నస్థాయి శూద్రకుటుంబాల్లో శుభాశుభ కర్మలన్నింటిని జరిపిస్తూ ఉండినది ఈ దాసరులే. మంగలి, కుమ్మరి, గొల్ల, చాకలి మొదలైన కులాల కర్మాకర్మలన్నీ వీరి చేతులమీదుగానే జరుగుతుండేవి'. దీన్ని భిన్నకోణాలనుంచి అర్థం చేసుకోవచ్చు. దళితుల్లో ఆ కాలంలో వేగవంతమైన ఈ ప్రక్రియ ఎట్లా కొంతమందిని న్యూనత నుంచి బయటపడేసి తమ సమూహంలోనే కులీనులుగా మార్చింది అనేది చూడొచ్చు. బ్రాహ్మణీకరణ అనండి, లేదా అంతరాల సృష్టి అనండి, లేదా ఆధిపత్య సృష్టి అనండి అదెట్లా ఒక సమూహంలో జరుగుతుంది అనేది తెలుసుకోవచ్చు. ఆమెను చిన్ననాట తన పిల్లలతో పాటే ఉంచి స్కూళ్లలో చేర్పించి చదివించిన దర్శి చెంచయ్య గానీ, ఆమెకు ఆసరాగా నిల్చిన గోవిందన్నయ్య గానీ, మహీధర రామమోహనరావు సోదరులు గానీ వీళ్ళంతా వాడుకలో చెప్పుకుంటే అగ్రవర్ణాలే. 90 ఏళ్లక్రితం మాలదాసర్ల కుటుంబంలో పుట్టిన ఒక అమ్మాయిని, కమ్యూనిస్టు కుటుంబంలో భాగమైన అమ్మాయిని నాటి నాయకులు, సాహితీవేత్తలు అక్కున చేర్చుకున్న దృశ్యం అబ్బురంగా ఉంటుంది. దర్శి చెంచయ్య నుంచి గోవిందన్నయ్య దాకా ఎవరు వీళ్లంతా... ఆదర్శాల కోసం జీవితాన్ని అర్పించిన వారు. అదే సమయంలో కులపరమైన ఈసడింపు ఆచరణలో చూపిస్తూ నిన్ను చేసుకోకుండా ఫలానా సంబంధం చేసుకుంటే ఫలానా కట్నం మిగిలేది అన్నట్టు పరిపూర్ణ చెప్పిన జీవిత సహచరుడు కూడా కమ్యూనిస్ట నాయకుడే. కాబట్టి కామ్రేడ్లు అనగానే కమ్మారెడ్లు అనే రెటొరిక్ గానీ, కమ్యూనిస్టులు కులానికీ అతీతంగా ఉంటారనే ఇంకో రెటొరిక్ గానీ నిలబడేవి కావు. వాస్తవం బైనరీల్లో ఉండదు. కమ్యూనిస్టు ఉద్యమాలలో, అందులో మహిళల్లో కింది నుంచి కింది కులాలనుంచి వచ్చిన వారి ప్రయాణం కఠినంగా ఉండడానికి ఆస్కారమెక్కువ. ఎదురీత ఎక్కువ, బతుకుపోరు ఎక్కువ. మిగిలిన ఆటుపోట్లతో పాటు కుటుంబాన్ని నిలబెట్టడానికి చాలా యాతన పడాల్సి ఉంటుంది. అది పరిపూర్ణ జీవితంలోనే కాదు, తర్వాత వచ్చిన తీవ్రమైన ఉద్యమాల్లో కూడా చూస్తాం. ఉద్యమాల్లో పూర్తిస్థాయిలో ఉన్నప్పుడు అదేదో వేరే గ్రహంలో ఉన్నట్టుంటుంది. బయటపడాల్సి వస్తే నీటి ఒడ్డున పడ్డ చేప పరిస్థితే. కింది వర్గాల వారికి, కింది కులాల వారికి కేపిటలూ, సోషల్ కేపిటలూ ఉండవు. పరిపూర్ణ దాటేసిన గండాల్ని గుండాల్ని వెనక్కి తిరిగి చూసుకుంటూ రాయడం వల్ల సామాన్యంగా కనిపించొచ్చేమో కానీ ఆ అనుభవాలన్నీ అసామాన్యమైనవి. కమ్యూనిస్టులు పెద్ద యెత్తున సినీ ప్రవేశం చేయడానికి సంబంధించి ఇప్పటికే కొన్ని అంశాలు చర్చలో ఉన్నాయి. దానికి విలువైన చేర్పు పరిపూర్ణ చేశారు. క్రూరాతి క్రూరుడుగా పేరుబడిన పోలీస్ ఆఫీసర్ పళనియప్పన్ బారినుంచి తప్పించుకోవడానికి చాలామంది కమ్యూనిస్టులు చెన్నై బాట పట్టారని రాసుకొచ్చారు. చిత్రహింసలకు, బూటకపు ఎన్‌కౌంటర్లకు పేరుబడిన, నాజీగా ముద్రపడిన పళనియప్పన్ పరిపూర్ణ విషయంలో సాత్వికంగా వ్యవహరించడం ఈ దేశంలో కులం పాత్రను మరో వైపునుంచి పట్టించే ముఖ్యమైన అంశం. 'రాష్ట్ర వ్యాప్తంగా అట్లా పేరు బద్దవాడు నా పట్ల అంత దయగా, సాత్వికంగా ఉండడానికి కారణం తనలాగే నేను కూడా షెడ్యూల్డ్ కులాలకు చెందిన దాన్ని కావడం అవ్వచ్చేమో! రెండో కారణం నా పద్దెనిమిదేళ్ల చిన్న వయస్సు కూడా కావచ్చు'. ఈ గడ్డ మీద కులవర్గ ప్రయాణాలు చాలా జటిలమైనవి. వ్యక్తిగత జీవితంలో చేదు అనుభవాలున్నప్పటికీ వాటిని చర్చించే పద్ధతికి, రాజకీయాలను చర్చించే పద్ధతికి తేడా పాటించారు పరిపూర్ణ. భర్త గురించి రాస్తున్నప్పుడు కూడా అతని కార్యాచరణ గురించి రాస్తున్నపుడు ఆ తేడా కనిపిస్తుంది. సంయమనం కనిపిస్తుంది. జాషువాతో వాదన కావచ్చు. వైయక్తిక అనుభవాలు కావచ్చు. ఎంత నిక్కచ్చిగా రాయాలనుకున్నా స్వీయచరిత్ర రాస్తున్నపుడు ఎంతో కొంత సబ్జెక్టివిటీ పనిచేస్తుంది కదా, మనల్ని మనం ఫోకస్‌లో పెట్టుకుని రాస్తాం కదా అనిపించొచ్చు. అలాంటి డిస్కౌంట్లు ఎన్ని ఇచ్చుకున్నా పరిపూర్ణ జీవితానుభవాన్ని ఇంచుక కూడా తక్కువ చేయలేవు. అంత దీర్ఘమైన విశాలమైన లోతైన జీవితానుభవం. ఇవ్వన్నీ సరే, ఆమె తన్మయత్వంతో పాడుతుంటే వినడం గొప్ప అనుభవం. అవకాశముంటే మిస్ చేసుకోకండి.

# ప్రణాళికాబద్ధంగా దూరం చేస్తున్నారు!

డెబ్బై ఐదేళ్ల స్వాతంత్ర్య భారతంలో సామాజిక ఆర్థిక వ్యవస్థ మరింత కూలిపోవడానికి కారణం దళిత, బహుజన ఉత్పత్తి వర్గాలను ప్రధాన స్రవంతి లోని ఉత్పాదక శక్తులుగా మార్చకపోవడమే. అంటే ఒక 500 ఏళ్ల నుంచి నాటు వేసే కుటుంబాలు భూమి కలిగి లేకపోవడంబీ ఏ రంగంలో అయితే వారు తమ శ్రమను ధారబోస్తున్నారో ఆ రంగం భూస్వామ్య పెట్టుబడిదారుల చేతుల్లో ఉండడం ప్రధాన కారణం. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో శిశు ఆరోగ్య సంరక్షణ మరింతగా క్షీణించడం వలన పుట్టే పిల్లలు శక్తిమంతంగా పుట్టడం లేదు. మాతా శిశు పోషక ఆరోగ్య బాధ్యతలు మరింతగా క్షీణిస్తున్నాయి. అవినీతి అన్ని వైపులా అల్లుకుంటూ ఇచ్చే చేతికీ, తీసుకునే చేతికీ మధ్య వంద చేతులు ఏర్పడుతున్నాయి. భరత భూమిలో ప్రధాన వనరు భూమి. భూమి అందరి సొత్తు. కానీ ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడు అది ఐదు కులాల చేతుల్లోనే ఉంది. మొత్తం భారత దేశంలో సుమారు 6,000 కులాలున్నాయి. అయితే దాదాపు భూమి అంతా 100 కులాల చేతుల్లోనే ఉంది. ఇంతకంటే పెద్ద అసమానత మనకి ఏ దేశంలోనూ కనిపించదు. మన జాతీయాదాయం మొత్తంలో 22 శాతం... ఒక్క శాతం మంది దగ్గరే ఉంది. భారతదేశ సంపదాభివృద్ధి ప్రక్రియలోకి దళితులను ఎందుకు రానివ్వడం లేదు అనేది మన ముందున్న ప్రశ్న. ఇదంతా ఒక ప్రణాళికాబద్ధంగా జరుగుతోంది. సంపదను సృష్టిస్తున్న ఐటీ పరిశ్రమ భారతదేశంలో 1990 నుండి ప్రారంభమైంది. అతికొద్ది కాలంలోనే 16 లక్షల కోట్లు వ్యాపారం చేసింది. ఈ రంగంలో దేశంలోని పది, పది హేను కులాలే జొరబడ్డాయి. ఈ రంగంలోకి దళితులు ప్రవేశించకుండా పెద్ద ప్రయత్నం జరుగుతోంది. ఇది పెద్ద సామాజిక ద్రోహం. ఇక జీడీపీ సంగతికొస్తే... ప్రపం చంలో రెండు దేశాలు ముందున్నాయి. ఒకటి చైనా. రెండోది దక్షిణ కొరియా. దీనికి కారణం అక్కడ కుల, మత భేదాలు లేకుండా అందరినీ, అన్ని రంగాలలో ప్రోత్సహించడమే. భారతదేశంలో అటువంటి ప్రోత్సాహమే లేదు. దానికి కారణం కులవ్యవస్థ, అస్పృశ్యతా భావన. చైనా ప్రపంచంలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. చైనాతో మనం పోటీపడలేక పోవ డానికి కారణం మనదేశం లోని 60 కోట్ల మందినీ మనం ఉత్పత్తి రంగంలోకి తీసుకురాకపోవడం.

సామాజిక న్యాయానికి విఘాతం

ముఖ్యంగా 1970 తర్వాత ఏ కులం వారు ఆ కుల వ్యవస్థను పటిష్టం చేసుకుంటున్నారు. పారిశ్రామిక వ్యవస్థలు, విద్యా సంస్థలు అన్నింటిలోనూ స్వకులం వారినే రిక్రూట్ చేసుకుంటున్నారు. ఇది సామాజిక న్యాయ దూరం. మరోపక్క దేశంలో అవినీతి పెరిగిపోతోంది. అవినీతి మీద మాట్లాడే గళాలను అణచి వేయాలని చూస్తున్నారు. కనీసం స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, రామ్ మనోహర్ లోహియా, హీరేన్ ముఖర్జీ, డాంగే, పుచ్చలపల్లి సుందరయ్య, కృష్ణ మీనన్, మాలవ్యా, లాల్ బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా, సుశీలా నాయర్, మొరార్జీ దేశాయ్, నంబూద్రి పాద్ వంటి వారు ప్రజాస్వామ్యంలోని లొసుగులను గురించి తమ గళాలు వినిపించగలిగే వారు. ఇప్పుడా పరిస్థితి భారత దేశంలో లేదు. స్వాతంత్ర్య భారతంలో ప్రజల వాక్కుకు స్వాతంత్ర్యం లేదు. ఈ దశాబ్దంలో ఎంతో మంది తమ వాక్కు వినిపించి హతులయ్యారు. సంపన్న వర్గాలు, అగ్రకులాలు ఎన్నికలను పెట్టుబడి, రాబడిగా చూస్తున్నాయి. రాజకీయ రంగంలో ఓటు కొనడం ఎప్పుడు ప్రారంభించారో అప్పుడే ప్రజాస్వామ్య విలువలు కుప్పకూలడం ప్రారంభమయ్యింది. ధనికుల రక్షణ, పేదల భక్షణ కొనసాగుతోంది. పోలీసు వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, పాలక వ్యవస్థ ధనవంతులకు ఊడిగం చేస్తున్నాయి. ధనవంతులు మరింత ధనవంతులు కావడానికి కారణం రాజ్యాంగ ఉల్లంఘనే. ఈ 75 ఏళ్లలో శాస్త్రీయ, వైజ్ఞానిక, సాంకేతిక జ్ఞానం అంతరిస్తూ వస్తోంది. భారతదేశంలో ప్రధాన మతమైన బౌద్ధం పునరుజ్జీవం మీద దెబ్బ కొట్టారు. హిందూ మతో ద్ధరణకు పూనుకుని బడులు తగ్గించి గుడులు పెంచారు. హిందూ మతేతరమైన జైన, సిక్కు, బౌద్ధ, క్రైస్తవ, జొరాస్ట్రియన్ వంటి మత ధర్మాలను ఎదగకుండా చేశారు. మానవ, సామాజిక, వ్యక్తి ధర్మాలను ధ్వంసం చేసి అరాచకత్వాన్ని పెంచారు. భారతీయ తాత్వికులైన చార్వాకులు, సాంఖ్యాయనులు వంటి భౌతిక తాత్వికుల ధర్మాలను కాలరాశారు. వీటన్నిటి ఫలితంగా భారతదేశం సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక దోపిడీలో మగ్గుతోంది. స్వాతంత్ర్యం అగ్రకులాల, అగ్ర వర్గాల అనుభవైకవేద్యమయ్యింది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క దళితుడూ, బహుజనుడూ, మైనారిటీలు చేతబూనాల్సిన చారిత్రక సందర్భం ఇది. రాజ్యాంగం ఇచ్చిన ఉద్యమ హక్కుని, పోరాట హక్కుని పునరుజ్జీవింపజేసి మనుషులు చైతన్యవంతులై, నీతిమంతులై, వ్యక్తిత్వ నిర్మాణదక్షులై తమను తాము అమ్ముకోకుండాబీ తమను తాము రక్షించుకుని, జీవింపజేసుకుని, నూతన భావాలను పునరుజ్జీవింప జేసుకుని రాజ్యాధికార దిశగా కొనసాగ వలసిన రోజులివి. పోరాటం మానవుని హక్కు. జీవించడం మానవుని హక్కు. సంపద అందరికీ సమానంగా పంపిణీ అయ్యే వరకూ పిడికిళ్లు బిగుసుకునే ఉంటాయి.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 21, ప్రజాపాలన : సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదివారం రోజున మంచిర్యాల పట్టణంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, కో కన్వీనర్ నీరేటి రాజన్న లు మాట్లాడుతూ సింగరేణిలో రోజు రోజుకి ప్రవేటికరణ వేగవంతం అవుతుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కార్మిక బ్రతుకులు బాగుపడతాయని కొత్త హక్కులొస్తాయనే ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో 44 రోజులు సమ్మె చేసి రాష్ట్ర ఏర్పాటుకు తోడుపడిన సింగరేణి కార్మిక వర్గానికి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నూతనంగా ఒక హక్కు కూడా ఈ ప్రభుత్వం కల్పించలేదు, ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నీ ఒక్కొక్కటిగా హరించుకు పోతున్నాయి. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల పట్టణ ప్రాంతాలలో ప్రతి కార్మికునికి ఇంటి స్థలాల తో పాటు 10 లక్షల రూపాయలు, వడ్డీ లేని రుణం ఇస్తామని, సింగరేణి ప్రాంతంలో 50 భూగర్భను లు తీసి లక్ష యాభై వేల మంది కార్మికులను రిక్రూట్మెంట్ చేసుకుంటానని, ఓపెన్ కాస్ట్ గనులను పూర్తిగా రద్దు చేస్తామని ఎలాంటి దోపిడీ లేకుండా ప్రతి కార్మికుడు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుని కుమారుడికి వారసత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన తెలంగాణ జన సమితి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, సింగరేణిలో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో గోలేటి నుండి కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు బాయ్ టు బాయ్ జాతర ప్రోగ్రాం ఏర్పాటు చేయబోతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం,గోడిసెల శ్రీహరి, ఎం.ఎఫ్ బేగ్ , దాసరి జనార్ధ,న్ కాసర్ల ప్రసాద్ రెడ్డి ,వెంగళ కనకయ్య , జైపాల్ సింగ్ , పురం శెట్టి శ్రీధర్, మాదరబోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ కు సన్మానం



జన్నారం, ఆగస్టు 21, ప్రజాపాలన: ప్రాథమిక వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన గోట్ల రాజేష్ యాదవ్ ను తోటి స్నేహితులు బాలుర ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరంలో కలసి చదివిన పదవ తరగతి బృందం సన్మానించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాలుర ఉన్నత పాఠశాలలో ఎర్పాటు చేసిన సమావేశంలో స్నేహితులు మాట్లాడుతూ మును ముందు ఉన్నత పదవులు పోందలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్కెట్ వ్యవస్థ మరింత బలోపేతం అయ్యిందని వైస్ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం గోట్ల రాజేష్ యాదవ్ లను మంచిర్యాల జిల్లా ఏ.డి గజానంద్ ప్రమాణ స్వీకారం చేయించారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 1998-99 తరగతి బృందం స్నేహితులు, శ్రీధర్, శ్రీనివాస్, శివరాం, లచ్చన్న, రాజు రౌగు,రాజన్న, రమేష్, వెంకటేష్,బక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## చర్ల పటేల్ గూడెం కప్పాడు గ్రామంలో హరితహారం లో భాగంగా మొక్కలు నాటన డిఆర్డిఏ సర్ఫ్ డిపియం బాలరాజ్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 21ప్రజాపాలన ప్రతినిధి:75 వ స్వాతంత్ర స్వర్ణోత్సవాల లో భాగంగా ఈరోజు చర్ల పటేల్ గూడా గ్రామపంచాయతీ లోని బీరప్ప గుడి వద్ద మరియు కప్ప పహాడ్ గ్రామపంచాయతీ లోని పల్లె ప్రకృతి వనమునందు హరితహారం కార్యక్రమంలో చెట్లు నాటడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి డి.ఆర్.డి.ఎ/సెర్ప్-రంగారెడ్డి జిల్లా నుండి బాల్ రాజ్ డిపియం- (ఎఫ్ ఐ), రవీందర్ ఏపియం సర్పంచులు కంబాలపల్లి గీతరాంరెడ్డి సామల హంసమ్మ , ఎంపీటీసీ ఆంజనేయులు ఉప సర్పంచ్ నరేందర్ ,వార్డు మెంబర్ ఇందిరా , చంద్రిక సిసి , సెక్రటరీలు శ్రీనివాసు ,విక్రమ్ , గ్రామ సంఘాల అధ్యక్షులు వివో ఏలు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## పత్రికా రంగంలో చెదరని ముద్ర వేసిన సియాసత్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజాపాలన,ప్రతినిధి) : పత్రికా రంగంలో "సియాసత్ ఉర్దూ దినపత్రిక" చెదరని ముద్ర వేసిందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు. "సియాసత్ ఉర్దూ పత్రిక " 75 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని "సియాసత్ జర్నలిస్టులకు" శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనేక సంచలనమైన వార్తలు రాసి ప్రజల సమస్యల పరిష్కారానికై సియాసత్ తోడ్పడిందన్నారు . ఈ సందర్భంగా సియాసత్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అబ్దుల్ జమీల్, అబ్దుల్ గప్పార్, అబ్దుల్ సపిల్, ఏజాజ్ అహ్మద్ లను ఘనంగా సన్మానించి, సియాసత్ దినపత్రిక యాజమాన్యానికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్ గౌడ్, అబ్దుల్ అన్నాన్, సురేష్ చారి, సోజర్, తిరుపతి, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు రాజీనామా పంపిన డా.శైలేందర్ రెడ్డి



జగిత్యాల, ఆగస్టు, 21 ( ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెరాస సీనియర్ నాయకులు డా. శైలేందర్ రెడ్డి తెరాస ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తు లేఖను పంపారు. ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. ఈ లేఖలో గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో సుశిక్షితుడైన, క్రమశిక్షణ కలిగిన ప్రజల నాయకుడిగా పనిచేశానని శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీ నాయకత్వంలో ఏ పని అప్పగించినా రాజీపడకుండా కష్టాలు, కన్నీళ్లు దిగమింగుకుంటు పార్టీ బలోపేతానికి, కార్యకర్తలను కాపాడుకుంటూ పనిచేశానని పేర్కొన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల తెరాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆమోదించాలని సీఎం కు పంపిన లేఖలో డాక్టర్ శైలేందర్ రెడ్డి కోరాడు.

## పొలాల అమావాస్య ను రాష్ట్ర పండగగా గుర్తించాలి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 21, ప్రజాపాలన : పొలాల అమావాస్య ను రాష్ట్ర పండగ గా గుర్తించాలని ఆదివారం రోజున పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత ను వారి నివాసంలో మర్యాదపూర్వకం గా తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ నేత కలిసి పార్లమెంట్ పరిధిలోని పలు సమస్యలను ప్రస్తావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నేతాకాని జాతి ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకునే పొలాల అమావాస్యను రాష్ట్ర ప్రభుత్వ పండుగ గా గుర్తించి సెలవు దినంగా ప్రకటించేలా చొరవచూపలని కోరారు. ఈ సదర్భంగా వెంకటేష్ నేత మాట్లాడుతూ పండగను జరుపుకునే ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు, త్వరలోనే ఈ పండగను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించేలా చొరవచూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రొఫెసర్ జాడి ముసలయ్య , సలహాదారులు కమిటీ సభ్యులు ముడిమడుగుల శంకర్, విద్యార్థి నాయకులు కమెరా రామకృష్ణ , దుర్గం వినోద్ కుమార్, రాజేష్ , కార్తిక్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 21. ప్రజాపాలన :భావి తరాలకు సహజ వాయువుతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం కోసం మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవంలో భాగంగా ఆదివారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీ పరిధిలోని పౌనూరు కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, తహశీల్దార్ మోహన్రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి సత్యనారాయణ, అటవీ డివిజనల్ అధికారి వినయకుమార్ సాహు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, అటవీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్




ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు21(ప్రజాపాలన, ప్రతినిధి) : ఈ నెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐకేపీ, విఓఏ,లు ప్రజలకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల గురించిఅవగాహన కల్పిస్తూ, వివో గ్రూపుల ద్వారా బ్యాంకులలో నిధులను జమ చేస్తూ, అనేక మంది మహిళలకు డ్వాక్రా రుణాలు ఇప్పిస్తూ, ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. వీరి కష్టాన్నితెలంగాణ ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ, కనీస వేతనం రూ 21 వేలు ఇవ్వాలని, పిఆర్సి 30శాతం అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కేబీ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐకెపి, వివో ఏ లు పెద్ద ఎత్తున తారలి వెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాధా, పైమా, రమా, అర్చన,జ్యోతి, సునీత, శారద, రమేష్ బుద్ధ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై దాడి చేసిన వారిని శిక్షించాలి

### మూగ జీవాలను విచక్షణ రహితంగా కొడుతున్నాడని కాళ్లు పట్టుకున్న కనికరించని సుబాబుల్ యజమాని





బోనకల్, ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి: సుబాబుల్ పంట చేలోకి వేకలు గేదెలు వచ్చాయని కారణంతో మూగ జీవాలైన మేకను కొట్టి చంపి తమను అసభ్య పదజాలంతో తిడుతూ తమపై రావినూతలకు చెందిన ఐదుగురు వ్యక్తులు తమను కొట్టారని స్థానిక గిరిజన బాధితులు గుగులోతు రజిని, గుగులోత్ నాగులు తీవ్ర మనోవేదంతో పాత్రికేయులకు తెలిపారు. బాధితులు తెలిపిన కథనం ప్రకారం రజిని నాగులకు చెందిన మేకలు గేదెలు మేత మేసే క్రమంలో రావినూతల గ్రామానికి చెందిన వారి శుభాబుల్ పొలంలోకి వెళ్ళాయి. ఈ క్రమంలో ఆ పొలం యజమానులు తీవ్ర కోపంతో మూగ జీవాలను విచక్షణ రహితంగా కొట్టి ఒక మేకను అక్కడికక్కడే చంపేశారని, మరో మేకను కంటిలో కర్రతో పొడిచారని బాధితురాలు తన ఆవేదనను వ్యక్తపరిచింది. మూగ జీవాలను కొట్టవద్దని వారి కాళ్లు పట్టుకొని వేడుకోగా కనికరించకపోగా అసభ్య పదజాలంతో తిడుతూ మహిళపై చేయి చేసుకున్నారని బాధితురాలు వా పోయింది. ఇదే క్రమంలో మరొక బాధితుడైన గుగులోతు నాగులును సుబాబుల్ యజమానులు తీవ్ర పదజాలంతో దూషిస్తూ తల పగలగొట్టారని బాధితుడు తెలిపాడు. జరిగిన సంఘటనపై ఇది ఏమిటని ప్రశ్నించగా మూగ జీవాలను విచక్షణ రహితంగా కొట్టి ఒక మేకను చంపడమే కాకుండా తమను తిడుతూ కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు గుగులోతు నాగులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## భీమ్ సంస్కృతిలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఆగస్టు 21: బొంరాస్ పేట్ మండలంలోని చిల్మల్ మైలారం గ్రామంలో "భీమ్ సంస్కృతి" లో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం చిల్మల్ మైలారం కమిటి ఆధ్వర్యంలో బర్ల మహేశ్వరి - యాదయ్య దంపతుల గారి కూతురు "వర్షిణి మొదటి పుట్టినరోజు వేడుకలు" బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గంలో ఘనంగా జరగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా %ఖ%. రమేష్ బాబు అధ్యక్షులు కోడంగల్ నియోజకవర్గం గారు, డప్పు శ్రీను బొంరాస్ పేట్ మండల ఇంచార్జ్ గారు హాజరై ప్రతి ఒక్క కుటుంబం ఇలాంటి కార్యక్రమము చేసుకోవాలని... "బాబాసాహెబ్ అంబేద్కర్" గారి ఆలోచన విధానం గురించి అవగాహన కల్పించి మహనీయుల ఆలోచన విధానం "భీమ్ సంస్కృతి" లో వర్షిణి గారితో కేకు కటింగ్ చేయించారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు వర్షిణి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కమిటి సభ్యులు, %+% అశోక్, రమేష్, బొంరాస్ పేట్ పట్టణ అధ్యక్షులు మహేష్, మాజీ అధ్యక్షులు సాయిలు, పోస్ట్ మాన్ వెంకటయ్య, చిల్మల్ మైలారం కమిటి సభ్యులు, %ఋ్రా% బొంరాస్ పేట్ మండల అధ్యక్షులు నిఖిల్ మహారాజ్ మరియు అంబేద్కర్ వాదులు బహుజన వాదులు మహిళలు వర్షిణి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్ నుంచి టాల్కమ్ పౌడర్ ఔట్

కరీంనగర్, ఆగస్టు 21 :కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలో శిశు మరణాల రేటును తగ్గించాలనే ఉద్దేశంతో టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్ పేరుతో ఓ పథకాన్ని అమలు చేస్తోంది. ప్రసవం అనంతరం మహిళలకు, వారి పిల్లలకు కావాల్సిన 16 రకాల ఐటమ్లను తెలంగాణ ప్రభుత్వం ఓ కిట్ రూపంలో బాలింతలకు అందజేస్తోంది. అయితే ఈ కిట్లో అందిస్తున్న ఓ కీలకమైన ప్రొడక్ట్ విషయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తర్జనబర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కిట్లో ఓ ప్రముఖ కంపెనీకి చెందిన టాల్కమ్ పౌడర్ అందిస్తున్నారు. అయితే సదరు కంపెనీ ఉత్పత్తి చేస్తున్న టాల్కమ్ పౌడర్ పై ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా వివాదం నెలకొంది. క్యాన్సర్కు కారణం అవుతోందని సదరు కంపెనీ ఉత్పత్తి చేస్తున్న టాల్కమ్ పౌడర్పై అంతర్జాతీయంగా పలు దేశాల్లో నిషేధం కొనసాగుతోంది.అంతర్జాతీయం వస్తున్న ఆరోపణల నేపథ్యంలో అమెరికాకు చెందిన సదరు కంపెనీ 2023 నుంచి తామ సంస్థ టాల్కమ్ పౌడర్ ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు ఇటీవలే ప్రకటించింది. కేసీఆర్ కిట్లో అందిస్తున్న ప్రొడక్టుల్లో ఈ సంస్థకు చెందిన ఉత్పత్తులే అధికంగా అందజేస్తుండగా టాల్కమ్ పౌడర్ విషయంలో అధికారులు ఆలోచనల్లో పడ్డట్లు తెలుస్తోంది. కేసీఆర్ కిట్లో ఈ టాల్కమ్ పౌడర్ను ఉంచాలా లేదా అనేదానిపై వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు కసరత్తు జరుపుతున్నట్లు తెలుస్తోది. అయితే ఈ టాల్కమ్ పౌడర్ విషయంలో జాతీయ ఔషధ నియంత్రణ సంస్థ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో వేచి చూడాలని ఆ తర్వాతే కేసీఆర్ కిట్లో సదరు ప్రొడక్ట్ ఉంచాలా వద్దా అనేది నిర్ణయం తీసుకోవచ్చనే అభిప్రాయం అధికారుల్లో వ్యక్తం అయినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచడంతో పాటు శిశుమరణాల రేటును తగ్గించే ఉద్దేశంతో 2017 జూన్ 2న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ స్కీమ్ను లాంచ్ చేశారు. ఈ కిట్లో 16 రకాల ఐటమ్స్ను అందజేస్తున్నారు. శిశువుకు ఉపయోగపడే బేబీ సోపులు, బట్టలు, డైపర్లు, నాప్కిన్స్, దోమల తెర, బేబీ పౌడర్, బేజీ ఆయిల్ వంటి వస్తువులు అందజేస్తున్నారు. అయితే ఈ వస్తువులన్నింటిలోనూ టాల్కమ్ పౌడర్ విషయంలో అధికారులు తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది.

## స్వతంత్ర భారత వజ్రోత్సవంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం



కోరుట్ల, ఆగస్టు 21 ( ప్రజాపాలన ప్రతినిధి ): స్వతంత్ర భారత వజ్రోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కావేరి గార్డెన్, సంగెం రోడ్ వద్ద ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మరియు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది సంగెం రోడ్ కి ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమెల్యే విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, ఏసిపి వి.బి శ్రీనివాస్, డై.ఈ.ఈ అభినయ్, ఏ.ఈ లక్ష్మి, మేనేజర్ సీ.ఎచ్. శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, అర్.పి లు, పాల్గొన్నారు.

## చెదురుమదురు వర్షాలు

విశాఖపట్నం: రెండు రోజుల కిందట ఒడిశాలో తీరం దాటిన తీవ్ర వాయుగుండం ఆదివారం నాటికి బలహీనపడి వాయుగుండంగా మారి ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ప్రాంతంలో కొనసాగుతోంది. సోమవారం నాటికి ఇది మరింత బలహీనపడుతుందని వాతావరణశాఖ తెలిపింది. అయితే వాయుగుండం రాష్ట్రానికి దూరంగా ఉండడం, నైరుతి రుతు పవనాలు బలహీనంగా మారడంతో ఒక్కసారిగా వర్షాలు తగ్గాయి. అనేక చోట్ల ఆకాశం నిర్మలంగా ఉండడంతో పాటు ఎండ తీవ్రత కొనసాగింది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఆదివారం తిరుపతిలో 37 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రతకు అనేక చోట్ల వాతావరణ అనిశ్చితి నెలకొని, పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## డెంగ్యూ దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో వేణుమాధవ్



బోనకల్, ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఆదివారం డేంగ్యు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో బాగాంగ గ్రామం లో ముమ్మరంగా శాన్ టేషన్, డ్రేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిషరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాతటైర్లు కొబ్బారి బోండాలు, ప్లాస్టిక్ కవర్ లు పాతకుండలలో నీటి తోట్టిలో నీరు నిల్వ లేకుండా చేయాలని సూచించారు. 4 బృందాల ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నీటి గుంటలలో తిమొపాస్ మందు ను స్ప్రే చేయించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఎంపీడీవో వేణు మాధవ్, ఎం పి ఓ శాస్త్రి, హెల్త్ సూపర్ వైజర్ దానాయ్య, ఏఎన్ఎం తిరపతమ్మ ,సర్పంచ్ మర్రి తిరుపతిరావు లు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ ఆస్టేంటు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజు**



వికారాబాద్ బ్యూరో 20 ఆగసు ప్రజాపాలన : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజు సూచించారు. ఆదివారం బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ వికారాబాద్ కో ఆర్డినేటర్ సత్తయ్య ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ వారి సహకారంతో జిల్లాలోని మహిళలకు ఉచిత శిక్షణ మగ్గం వర్క్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డైరెక్టర్ నాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మగ్గం శిక్షకురాలు సంధ్యారాణి 40 రోజుల పాటు శిక్షణార్థులకు శిక్షణ ఇచ్చారని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న70 మంది మహిళలకు డైరెక్టర్ నాగరాజు సర్టిఫికెట్లు అందించారు. ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలని హితవు పలికారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మగ్గం చేదోడువాదోడుగా నిలుస్తుందన్నారు. స్వయం కృషితో ఆర్థిక ఇబ్బందులను తొలగించవచ్చని వివరించారు. తాను నేర్చుకున్న మగ్గం వర్క్ ద్వారా 10 మందికి ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య, ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గిరిబాబు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## నాలుగవరోజుకు చేరుకున్న సహస్ర చండీయాగం



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 21ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ముఖ్య అతిథులుగా యాగానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర అడీషనల్ డిజిపి శ్రీ బత్తుల శివధర్ రెడ్డి దంపతులు , ఎమ్మెల్సీ శ్రీ కె నవీన్ రావు , నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి , అసెంబ్లీ కార్యదర్శి శ్రీ నరసింహాచార్యులు గారలు తదితరులు. పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ.

సాయంత్రం శ్రీశ్రీశ్రీ సీతారామస్వామి వారి కళ్యాణం, సకుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరుతున్న మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎలిమినేడు సర్పంచ్ అశోక్ గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ ముఖ్యం..: ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, ఆగస్ట, 21 ( ప్రజాపాలన ప్రతినిధి): మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ ముఖ్యం అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఆదివారం నాడు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం లో ప్రజలతో కలిసి జగిత్యాల ధరూర్ క్యాంప్ పార్క్ లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల పోరాటం తర్వాత మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నాం అని నేడు వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు మాస్ ప్లాంటేషన్ ధరూర్ క్యాంప్ పార్క్ లో చేయటం ఆనందం గా ఉందని అన్నారు. ప్రతి మున్సిపల్ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత హరిత హారం కార్యక్రమం చేపట్టి 6 నుంచి 10 లక్షల మొక్కలు నర్సరీల్లో పెంచుతున్నమని, ప్రతి గ్రామంలో సైతం నర్సరీ లను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నాం అని అన్నారు. ప్రతి గ్రామంలో, వార్డులలో ట్రాక్టర్ ట్యాంకర్ ఏర్పాటు చేస్తూ మొక్కలకు నీళ్లు అందిస్తూ వాటిని సంరక్షిస్తున్నమని అన్నారు. రాష్ట్రం లో అటవీ విస్తీర్ణం సైతం పెరిగిందని అన్నారు. జగిత్యాల చుట్టూ శివారు ప్రాంతాలని పట్టణంలో కలిపి హరిత హారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, కమిషనర్ స్వరూప రాణి, స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, కౌన్సిలర్ లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, ఆగస్టు 21 (ప్రజాపాలన ప్రతినిధి): 75వ భారత స్వతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం చెల్గల్ గ్రామ శివారులో హరితహారం కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొని మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ గారి నేతృత్వంలో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సహకారమైందని అన్నారు. స్వతంత్ర సమరయోధుల గొప్పతనాన్ని అందరికీ తెలిసేలా 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, సర్పంచ్ ఎల్లా గంగానర్స్ రాజన్న, డి.ఆర్.డి.ఎ వినోద్ ఎస్సి కార్పొరేషన్ పిడి లక్ష్మీనారాయణ, డిపిఒ నరేష్ ఎంపిడిఒ రాజేశ్వరి, ఎఫ్ఆర్ఒ ప్రణీత కౌర్, ఎంపిఒ రవిబాబు, ఐకెపి ఎపియం గంగాధర్, గ్రామ వార్డు సభ్యులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటా: సోప్పరి రవికుమార్ ముదిరాజ్ (టోనీ)



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 21ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చెందిన బండ స్వామి మరణించిన విషయం తెలుసిందే దశ దిన కర్మ సందర్భంగా కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని ఇచ్చి తన వంతు సహాయంగా క్వింటాళ్లు బియ్యంని అందజేసిన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోప్పరి రవికుమార్ ముదిరాజ్ (టోనీ) ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మమ్మల్ని గుర్తించి తన వంతుగా సహాయం అందించినందుకు (టోనీ) కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కిరణ్, సందీప్, చింటూ, సుదీర్ , మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



ఇబ్రహీంపట్నం ఆగస్ట తేదీ 21ప్రజాపాలన ప్రతినిధి: ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఆదివారం ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పరిసర ప్రాంత ప్రజలు ఇదివరకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, నేటి నుంచి ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని, కావున ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఆధార్ కేంద్రం నిర్వాహకులు ఎన్. నర్సింహ మాట్లాడుతూ. బయోమెట్రిక్, ఫోటో చేంజ్, పేరు, అడ్రస్, జెండర్, మొబైల్ నెంబర్, చైల్డ్ ఎన్రోల్మెంట్ అప్డేట్ వంటి సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నారణి మౌనిక సుధాకర్, కొప్పు కృష్ణంరాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, గ్రామ అధ్యక్షుడు నారణి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ఆభరణాలు,నగదు చోరీ



కోరుట్ల, ఆగస్టు 21 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని హుండీ బద్దలు కొట్టి నగదు అపహరించారు. అమ్మ వారి బంగారు ముక్కు పుడక, పుస్తెలు ,వెండి ఆభరణాలు చోరీ చేశారు. ఉదయం ఆలయ పూజారి వెళ్ళేసరికి ఆలయం యొక్క తలుపులు బద్దలు కొట్టి ,హుండీ తాళం తెరిచి వుండడం చూసి ఆలయ కమిటీ, గ్రామ సర్పంచ్ కు సమాచారం అందిచారు. సమాచారం తెలుసుకున్న ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ హుటాహుటిన ఆలయానికి చేరుకుని కోరుట్ల ఎస్ఐ కి సమాచారం అందిచారు. సుమారు అమ్మవారు ఆభరణాలు 90 వేల వరకు ఉంటుందని, హుండీ సుమారు ఐదు సంవత్సరాల నుండి లెక్కించకుండ వుందని తెలిపారు. వెంటనే దొంగలను పట్టుకొని చోరీ అయిన ఆభరణాలు, నగదును రికవరీ చేసి ఇవ్వాలని సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య కోరారు.

## వజ్రోత్సవాల్లో స్వతంత్ర సమరయోధులను విస్మరించడం శోషనీయం: డాక్టర్ మద్దెల ప్రసాద రావు



మధిర ఆగస్టు 21 ప్రజా పాలన ప్రతినిధి స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను విస్మరించడం శోసనీయమని వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు చింతకాని మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలో మధిర ముదిగొండ మండలాల్లో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వతంత్ర సమరయోధులను వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను 15 రోజులు పాటు నిర్వహించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందులో ఒక్కరోజైనా స్వాతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను గౌరవించే కార్యక్రమం చేపడితే బాగుండేదని ఆయన సూచించారు. ఎంతోమంది త్యాగదనుల పోరాటాలు ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. అటువంటి స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆయన పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో సర్దార్ జమలాపురం కేశవరావు శీలం సిద్ధారెడ్డి బోడెపుడి వెంకటేశ్వరరావు నల్లమల్ల గిరి ప్రసాద్ రావు బొమ్మ కట్టి సత్యనారాయణ మిరియాల నారాయణ గుప్తా వేమిరెడ్డి ప్రతాపరెడ్డి లాంటి ఎంతోమంది యోధులు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మధిర సరిహద్దు కేంద్రంగా పోరాటాలు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా రాజన్న బిడ్డ వైఎస్ షర్మిల వైయస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు ప్రజలందరూ మార్పు కోసం రాజన్న రాజ్యం కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ఆదరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షులు సామినేని రవి మరికంటి శ్రీనివాసరావు మరికంటి వెంకట్ లక్ష్మారెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బాక్సాఫీస్ వద్ద కార్తికేయ-2 దుమారం!

థియేటర్లకి జనాలు రావడంలేదని? బెంబేలెత్తిపోయిన నిర్మాతలకి ఇప్పుడా బెంగ తీరిపోయింది. సీతారామం బింబిసార కార్తికేయ-2 లాంటి చిత్రాల థియేటర్లు జనాలతో కళకళలాడుతున్నాయి. ఇక కార్తికేయ-2 హిందీ బెల్ట్ లో సైతం దూసుకుపోవడంతో నిర్మాతల్లో మరింత కాన్ఫిడెన్స్ బిల్డ్ అయింది. కంటెంట్ ఉన్న సినిమాలు నిర్మిస్తే జనాలు డైవర్ట్ అవరని ఓ క్లారిటీ వచ్చింది.వసూళ్ల పరంగా కార్తికేయ -2 దేశ వ్యాప్తంగా బాక్సాఫీస్ ని ఓ రేంజ్ లో మోత మోగిస్తోంది. హిందీలో సరదాగా 50 థియేటర్లలో రిలీజ్ అయిన అదే సినిమా నేడు నార్త్ స్టేట్స్ అన్ని థియేటర్లని కబ్జా చేసింది. దాదాపు 1000 థియేటర్లకు పైగా ఆక్యుపై చేసినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ సినిమాల్ని




సైతం తలదన్ని తెలుగు సినిమా ఉత్తరాదిన దుమ్ముదులిపేస్తున్నట్లు లెక్కే.ఇది నిజంగా హిస్టరీ అనే చెప్పాలి. చిన్నగా రిలీజ్ అయి ఈ స్థాయిలో థియేటర్ ఆక్యుపెన్సీ పెంచుకోవడం అంటే? చిన్న విషయం కాదు. సినిమాలో సత్తా ఉంటేనే అది సాధ్యం. కార్తికేయ-2 విష్ణుతత్వాన్ని బేస్ చేసుకున్న సినిమా కావడమే అక్కడ సక్సెస్ అవ్వడానికి ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఒక్క హిందీ వెర్షన్ లోనే ఇప్పటివరకూ 8 కోట్లకు పైగా షేర్ రాబట్టింది.మొదటి వారం ముగిసే సరికి 50 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. వరల్డ్ వైడ్ వారం రోజుల షేర్ 26 కోట్ల వరకూ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో తొలి 18 కోట్లు షేర్ ..30 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. నైజాం షేర్ 6.5 కోట్లు కాగా..సీడెడ్ 2.75 కోట్లు తెచ్చింది. ఆంధ్రాల్లో మిగతా ఏరియాలన్ని కలుపుకుంటే 8.65 కోట్లు షేర్ వచ్చింది.ఇక అమెరికాలో హాఫ్ మిలియన్ మార్క్ ని టచ్ చేసింది. స్టిల్ థియేటర్లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. హిందీ నుంచి వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 100 కోట్లకు రీచ్ అయినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఈ సినిమా థియేట్రికల్ హక్కులు 14 కోట్లకు అమ్ముడు పోయింది. తొలి వారంలోనే రెట్టింపు షేర్ రాబట్టింది. అంటే సినిమా అప్పటికే డబుల్ ప్రాఫిట్ లో కి వెళ్లిపోయింది.

# 60 ఏళ్లు వచ్చాక ఈ 20రోజులు మర్చిపోలేను!



లైగర్ చిత్రాన్ని పాన్ ఇండియా హిట్టుగా మలిచేందుకు ఏ ఒక్క అవకాశాన్ని విజయ్ వదిలిపెట్టడం లేదు. ఈ మూవీకి అటు ఉత్తరాదిన అద్భుతమైన ప్రచారం చేసుకున్నాడు. ఇంతలోనే తెలుగు రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలతో హీట్ పెంచేస్తున్నాడు.ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి గుంటూరు మోతడక లోని చలపతి ఇంజనీరింగ్ కాలేజీ లో ఘనంగా జరిగింది. ఈ వేదికపై విజయ్ దేవరకొండ మాట్లాడుతూ బోలెడన్ని పంచ్ లు విసిరాడు. నిజానికి పూరి గారు స్టోరీ చెప్పిన వెంటనే మైండ్ బ్లాక్ అయిందని పోకిరి మార్క్ డైలాగ్ తో అదరగొట్టాడు. ఇలాంటి స్టోరీ కోసం ఎంతైనా కష్టపడాల్సిందే అని ఎన్నో రోజుల పాటు డైట్ మెయింటెయిన్ చేస్తూ వర్కౌట్స్ చేశానని కూడా విజయ్ తెలిపాడు. పూరి ఎంతో శ్రమించారని తన నాయిక అద్భుత పాత్రతో అలరిస్తుందని కూడా కితాబిచ్చాడు. నాకు 60 ఏళ్ళు వచ్చాక కూడా లైగర్ కోసం నేను గడిపిన ఈ 20 రోజులు ఎప్పటికీ మర్చిపోలేనని విజయ్ పంచ్ విసిరాడు.ఫ్యాన్ కి ప్రత్యేకంగా థాంక్స్ చెప్పిన విజయ్ ఇక మూవీ కి పని చేసిన ప్రతి ఒక్క యాక్టర్ టెక్నీషియన్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపాడు. థియేటర్లలో సినిమాని వీక్షించాల్సిందిగా అభిమానులను కోరాడు.

ఎన్నడూ లేనంత వ్యతిరేకత..?

లాల్ సింగ్ చద్దా-పఠాన్ తర్వాత నెటిజనులు విజయ్ దేవరకొండ నటించిన లైగర్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. బాలీవుడ్ బహిష్కరణ ఉద్యమం దక్షిణాది చిత్ర పరిశ్రమలోను ప్రతిధ్వనిస్తోంది. విజయ్ దేవరకొండ నటించిన లైగర్ ట్రెండ్ తాజా లక్ష్యంగా మారింది. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించి నిర్మించిన లైగర్ ఆగస్ట్ 25 న విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే అంతకు ముందే చ%దీశీఎఞొఅస్త్రవతీవీశీజఅవ% ట్విట్టర్ లో ట్రెండ్ అవుతోంది. లైగర్ నిషేధానికి నెటిజనులు రకరకాల కారణాలను పేర్కొంటున్నారు. ప్రధానంగా తెలుగు సినిమాను బహిష్కరించడానికి కారణం కరణ్ జోహార్ ప్రమేయం కలిగి ఉండడమే.తెలుగు బెల్ట్ లోనూ దీనిపై డిబేట్ పీక్స్ కి చేరుతోంది. మీరు %ఖజీా%తో లేదా బుల్లివుడ్ (వ్యంగ్యం) కు చెందిన మాఫియాతో కలిసి ముందుకు వెళితే నిషేధిస్తామని లైగర్ కి ఒక నెటిజన్ వార్నింగ్ ఇచ్చాడు. ప్రియమైన విజయ్కి ప్రజలు ఎందుకు బహిష్కరిస్తారో తెలియదు. ఎందుకంటే బాలీవుడ్ ఎల్లప్పుడూ మన సంస్కృతిని అగౌరవపరుస్తుంది. బాలీవుడ్ నటుడు ఎల్లప్పుడూ ప్రజలను బాధించే స్టేట్ మెంట్ లను ఇస్తుంటారు. ప్రజల ఆదరణతోనే ఒక వ్యక్తి తనను తాను స్టార్ అని పిలుచుకుంటాడు! కానీ ఇప్పుడు ప్రజలను బాధించేవారికి అండగా నిలవొద్దు! అని ఒక నెటిజన్ అన్నారు.లాల్ సింగ్ ఛద్దా-రక్షా బంధన్-దోబారా సహా ఇంకా విడుదల చేయని పఠాన్ ని కూడా నిషేధించాలని ట్విట్టర్ లో ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ నటించిన లాల్ సింగ్ చద్దా చిత్రాన్ని ప్రజలు బహిష్కరించడం సరికాదని విజయ్ దేవరకొండ అన్నారు. ఒక సినిమా సెట్ లో నటీనటులు దర్శకులే కాకుండా ఇంకా చాలా ముఖ్యమైన పాత్రలు ఉంటాయని నటీనటులు సిబ్బంది సహా 200-300 మంది సినిమాకి పనిచేస్తున్నారని చెప్పారు. ఒక సినిమా చాలా మందికి ఉపాధిని ఇస్తుందని విజయ్ అన్నారు.లాల్ సింగ్ చిత్రంలో నటించేది అమీర్ ఖాన్.. కానీ 2000-3000 కుటుంబాలకు అది బతుకును నడిపిస్తుందని కూడా విజయ్ ఆవేదన చెందాడు. సినిమాను బహిష్కరించాలని భావిస్తే మీరు అమీర్ ఖాన్ ను మాత్రమే ప్రభావితం చేయరు.. జీవనోపాధిని కోల్పోతున్న వేలాది కుటుంబాలను ప్రభావితం చేస్తున్నారు... అని కూడా విజయ్ అన్నారు. లైగర్ గురించి మాట్లాడుతూ.. కోవిడ్-19 కారణంగా అనేక వాయిదాల తర్వాత మేకర్స్ ప్రస్తుతం పూర్తి స్వింగ్ లో చిత్రాన్ని ప్రమోట్ చేస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ - పాటలను ఆకట్టుకున్నాయి. పాటలకు బాయ్ కాట్ ట్రెండ్ ని అనువర్తించారు. ఈ చిత్రం హిందీ చిత్రసీమలో విజయ్ ఆరంగేట్ర చిత్రం కావడంతో అక్కడ పెద్ద సందడి నెలకొంది.

# లాల్ సింగ్ చడ్డా రెంటికి చెడ్డ రేవడి పరిస్థితి

బాలీవుడ్ సూపర్ స్టార్ ఆమీర్ ఖాన్ హీరోగా తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన లాల్ సింగ్ చడ్డా డిజాస్టర్ గా నిలిచిన విషయం తెల్సిందే. ఆ సినిమాని ఆమీర్ ఖాన్ దాదాపుగా 250 కోట్ల బడ్జెట్ తో రూపొందించారు అంటూ వార్తలు వచ్చాయి. సినిమా విడుదల సమయంలో ఆమీర్ ఖాన్ గత వ్యాఖ్యల కారణంగా వివాదం చెలరేగిన విషయం తెల్సిందే. బాయ్ కాట్ లాల్ సింగ్ చడ్డా అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.లాల్ సింగ్ చడ్డా కోసం ఆమీర్ ఖాన్ దాదాపుగా మూడు సంవత్సరాల పాటు కష్టపడ్డాడు. ఆయన గత సినిమా ఫ్లాప్ అయిన నేపథ్యంలో ఈ సినిమా పై చాలా ప్రత్యేక శ్రద్దను పెట్టాడు. కనుక సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. అందుకే సినిమా విడుదల కాకముందే ప్రముఖ ఓటీటీ లు ఈ సినిమాను కొనుగోలు చేసేందుకు గాను ముందుకు వచ్చాయి.ఆమీర్ ఖాన్ ఈ సినిమా ను ఏకంగా 120 నుండి 125 కోట్ల వరకు డీల్ కుదిరితేనే అమ్మేసేందుకు సిద్ధం అయ్యాడు. కానీ సినిమా విడుదల కాక ముందే అంత భారీ మొత్తంను పెట్టేందుకు ఏ ఒక్క ఓటీటీ ముందుకు రాలేదు. సినిమా ఫలితం ఎలా ఉంటుందో తెలియకుండా అంత భారీ మొత్తాన్ని పెట్టలేం అంటూ ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ చేతులు ఎత్తేసిందట.వారు 80 కోట్ల వరకు ఇచ్చేందుకు ఓకే చెప్పారట. కానీ ఆమీర్ ఖాన్ తన సినిమా పై తనకు ఉన్న నమ్మకంతో ఏమాత్రం తగ్గకుండా వంద కోట్లకు కూడా ఇచ్చేది లేదు అంటూ డీల్ ను వదిలేశాడట. పైగా సినిమా థియేట్రికల్ రిలీజ్ అయిన ఆరు నెలల వరకు ఓటీటీ స్ట్రీమింగ్ చేయకూడదు అని కండీషన్ ను కూడా ఆమీర్ ఖాన్ పెట్టాడట.ఇప్పుడు ఆమీర్ ఖాన్ కండీషన్స్ ఆయన సినిమాకు పెద్ద చేటు




ను తెచ్చి పెట్టాయి. సినిమా డిజాస్టర్ గా నిలవడంతో ఓటీటీ లు కనీసం 50 కోట్లు పెట్టేందుకు కూడా ముందుకు రావడం లేదు అంటూ బాలీవుడ్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆమీర్ ఖాన్ ఇప్పుడు రెంటికి చెడ్డ రేవడు అన్నట్లుగా మారిపోయాడు అంటూ బాలీవుడ్ లో చర్చించుకుంటున్నారు.

# గాడ్ ఫాథర్" టీజర్ పై పెరుగుతున్న అంచనాలు.!

రేపు టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కావడంతో మెగా ఫ్యాన్స్ అంతా కూడా ఈ మెగా డే ని ఓ రేంజ్ లో ప్లాన్ చేసుకుంటుండగా ఇక మెగాస్టార్ నటిస్తున్న లేటెస్ట్ సాలిడ్ సినిమాలు నుంచి అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ చిత్రాల్లో దర్శకుడు మోహన్ రాజా తో ప్లాన్ చేసిన చిత్రం “గాడ్ ఫాథర్” నుంచి అవైటెడ్ టీజర్ ఈరోజు సాయంత్రం రాబోతుండగా దీనిపై భారీ అంచనాలు ఇప్పుడు నెలకొన్నాయి.మేకర్స్ కూడా ఇంట్రెస్టింగ్ పోస్ట్ తో మరిన్ని అంచనాలు పెంచుతుండగా ఫ్యాన్స్ కూడా ఈ టీజర్ లో మెగాస్టార్ ఎలా కనిపిస్తారు ఎలాంటి డైలాగ్స్ పేలుస్తారు అని చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నారు. మరి ఈ అవైటెడ్ టీజర్ ఎలా ఉంటుందో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా సూపర్ గుడ్ ఫిల్మ్స్ మరియు కొణిదెల ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.




## త్రివిక్రమ్ సినిమాలో మహేష్ ని ఇలా కూడా చూడబోతున్నామా??




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా ఇప్పుడు దర్శకుడు త్రివిక్రమ్ తో తన కెరీర్ లో 28వ సినిమా అలాగే తమ కాంబోలో హ్యాట్రిక్ సినిమాగా చేయనున్నారు. అయితే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా మేకర్స్ కూడా ఎక్కడా తగ్గకుండా ఈ చిత్రాన్ని 200 కోట్ల భారీ వ్యయంతో ప్లాన్ చేస్తున్నారు.అయితే ఈ చిత్రం కోసం మహేష్ ఆల్రెడీ ఒక కొత్త లుక్ ని చేయగా నిన్న అయితే బయటకి వచ్చిన తన ఫస్ట్ టైం షర్ట్ లేని ఫోటోలు ఓ రేంజ్ లో వైరల్ గా మారిపోయాయి. అయితే ఇక ఇక్కడ నుంచే మరింత ఆసక్తికరంగా మారిందని చెప్పొచ్చు.మరి ఈ హింట్ నెట్ త్రివిక్రమ్ లో మహేష్ తన సిక్స్ బాడీ ని ఏమన్నా చూపిస్తారా ఏమో అనే దానికి హింట్ కూడా కావచ్చని చెప్పొచ్చు. ఇక ఇది కానీ జరిగితే మహేష్ ఫ్యాన్స్ కి ఈ సినిమాలో ఇది ఒక బిగ్గెస్ట్ హైలైట్ అవుతుందని చెప్పాలి. ఎలాగో సినిమాని భారీ యాక్షన్ థ్రిల్లర్ గా ప్లాన్ చేస్తున్నారు. మరి మహేష్ పై ఇలాంటి సీన్ కూడా ఉంటుందో లేదో చూడాలి.

## సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “కళాపురం”

ప్రముఖ హాస్య నటుడు సత్యం రాజేష్ ఎట్టకేలకు కళాపురంతో కథానాయకుడిగా మారారు. టాలీవుడ్ స్టార్ హీరో, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ చేయడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈరోజు ఈ సినిమా మళ్లీ వార్తల్లో నిలిచింది. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం యూ/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. మేకర్స్ నుండి తాజాగా




ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా విడుదలైంది. సరికొత్త పోస్టర్ ద్వారా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయిన విషయాన్ని వెల్లడించారు మేకర్స్. ఈ చిత్రం ఆగస్ట్ 26, 2022న విడుదల కానుంది. కరుణ కుమార్ దర్శకత్వం వహించిన కళాపురంలో సంచిత పూనాచ, కాశీమ రఫీ, చిత్రమ్ శ్రీను, ప్రవీణ్ యెండమూరి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీ స్టూడియోస్, ఆర్4 ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989